RNI NO. TELTEL/2021/81092

Published from Jagtial

Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 228 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

శుక్రవారం

23, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## కరోనా ఆంక్షలు సాకు మాత్రమే

**జోడోయాత్ర ఆపాలన్నదే వారి ఉద్దేశం**

**కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్**




న్యూఢిల్లీ,డిసెంబర్22(ప్రజామంటలు):కరోనా ఆంక్షలు పాటించ కుంటే భారత్ జోడోయాత్రను నిలిపివేయాలన్న కేంద్ర ఆరోగ్య మంత్రి లేఖపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ స్పందించారు. అది కేవలం భారత్ జోడో యాత్రను ఆపేందుకు

మిగతా... 2లో

## శ్రీనివాసరావు అవినీతిని బయట పెడతాం


**ఎమ్మెల్యే టిక్కెట్ కోసం నాటకాలు: బండి**

కరీంనగర్,డిసెంబర్22(ప్రజామంటలు): వైద్య శాఖను చూసుకునే అధికారికి కనీస తెలివి లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ఎమ్మెల్యే టికెట్ కోసం మత విద్వేషాలు



రెచ్చగొడుతున్నారని విమర్శించారు. శ్రీనివాస్ రావు అవినీతిని రుజువు చేసి చూపిస్తామని చెప్పారు. తెలంగాణ స్టేట్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు పెద్ద అవినీతి పరుడు అని విమర్శించారు. 'ప్రజలను ఓ మతానికి చెందిన దేవుడు కాపాడారట. మరి ఆ దేవుడు ఉన్న దేశానికే పో ఎందుకు ఇక్కడ బతకడం' అని వ్యాఖ్యానించారు. ఓ మతానికి కొమ్ముకాసే అధికారివా అని ప్రశ్నించారు. ఒక్క హాస్పిటల్‌లో కూడా శ్రీనివాస్ రావు సరైన సౌకర్యాలు కల్పించలేకపోయారని ఆరోపించారు. సెస్ ఎన్నికల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటిస్తోన్న బీజేపీ (ఃఏఖ) రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చెప్పుదెబ్బలకు సిద్ధమేనని.. డీహెచ్ శ్రీనివాస రావును రోడ్లపై ఉరికించి ఉరికించి కొట్టినా తప్పులేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీహెచ్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఇప్పటికే ఒక రేంజ్‌లో దుమారం రేపుతున్నాయి. యేసు క్రీస్తు కృప వల్లే కరోనా నుంచి మనం విముక్తి అయ్యామని.. డీహెచ్ శ్రీనివాస్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. డీహెచ్ శ్రీనివాస్ ఓ అవినీతిపరుడని బండి సంజయ్ ఆరోపించారు. ఒక మతానికి మాత్రమే కొమ్ము కాస్తున్నారని ధ్వజ మెత్తారు. ప్రజలకు ఓ మతానికి

మిగతా... 2లో



## బీజేపీతో పొత్తుకే....

# బాబు డ్రామాలు

- ఆయన పాలనలో తెలంగాణకు తీరని అన్యాయం: హరీశ్
- ఆంధ్రా పార్టీల నేతలంతా బీజేపీ వదిలిన బాణాలే
- మోదీతో ఒప్పందం చేసుకునే తెలంగాణకు బాబు: గంగుల
- చంద్రబాబు సభకు ఏపీ నుంచి జనాలు: పువ్వాడ
- బీజేపీ పంపుతున్న నేతల జాబితాలో బాబు: శ్రీనివాస్‌గౌడ్
- ఒక్క బిల్డింగ్ కట్టి నేనే అభివృద్ధి చేశానంటే ఎలా: సబిత
- చంద్రబాబు రాజకీయాలు ఇక్కడ నడవవు: కవిత
- టీడీపీ సభ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల ధ్వజం

హైదరాబాద్, డిసెంబరు 22 (ప్రజామంటలు): ఏపీలో బీజేపీతో పొత్తు పెట్టు కునేందుకే చంద్రబాబు తెలంగాణకు వచ్చి డ్రామాలు ఆడుతున్నారని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన పాలనలోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, అన్ని వర్గాలనూ ఆయన మోసం చేశారని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ బీఆర్ఎసగా ఆవిర్భవించిన తర్వాత టీడీపీ ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడిన సంగతి తెలిసిందే. తెలుగు తమ్ముళ్లంతా తిరిగి పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై బీఆర్ఎస్ నేతలు మూకుమ్మడి మాటల దాడి చేశారు. మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ కవిత తదితరులు వేర్వేరుచోట్ల మాట్లాడుతూ చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. టీఆర్ఎసఎల్పీలో మంత్రులు పువ్వాడ అజయ్, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గురువారం హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి చేయకపోగా ఆంధ్రప్రదేశ్‌ను అప్పులపాలు చేసి అక్కడి ప్రజల ఛీత్కారానికి గురైన చంద్రబాబు తెలంగాణను అభివృద్ధి చేస్తారా? అని ప్రశ్నించారు. "ఏపీలో చెల్లని రూపాయి ఇక్కడ చెల్లుతుందా? ఖమ్మంలో బాబు షో చూస్తుంటే కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయి తీస్తాడట అన్నట్లు ఉంది. చచ్చిన బర్రె కుండెడు పాలిచ్చిందన్నట్లు ఆయన మాటలున్నాయి. ఆయన పాలన బాగా లేదని ఏపీ ప్రజలే చిత్తుచిత్తుగా ఓడించి వెళ్లగొడితే.. ఇక్కడికొచ్చి ఏమో చేస్తానని మాట్లాడటం విచిత్రంగా ఉంది"

మిగతా... 2లో




## శాసనసభలో బీఆర్ఎస్‌గా మారిన టీఆర్ఎస్

**బులిటెన్ జారీచేసిన అసెంబ్లీ సెక్రటేరియట్**

హైదరాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు): తెలంగాణ శాసన సభలో టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి గా మార్చారు. శాసనసభ, మండలిలో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తూ బులెటిన్ జారీ అయింది. టీఆర్ఎస్ఎల్పీ ఇక నుంచి బీఆర్ఎస్ఎల్పీగా కార్యకలాపాలు

మిగతా... 2లో

## కోవిడ్ కొత్త వేరియంట్‌పై కేంద్రం అప్రమత్తం

**అంతర్జాతీయపరిస్థితులను గమనిస్తున్నాం**

**పార్లమెంటులో వెల్లడించిన మంత్రి మాండవీయ**

న్యూఢిల్లీ,డిసెంబర్22 (ప్రజామంటలు): ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల్లో పెరుగుతున్న కొవిడ్ కేసులు, ఒమిక్రాన్ కొత్త వేరియంట్ కేసుల నమోదు నేపథ్యంలో



## కల్లాల నిర్మాణంపై దుష్ప్రచారం

**కేంద్రం తీరుకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళన**

**పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన కెటిఆర్**

హైదరాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు): కేంద్రరైతు వ్యతిరేక విధానాలపై రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునచ్చింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడే ఈ కల్లాల నిర్మాణాన్ని కావాలనే కేంద్ర ప్రభుత్వం

మిగతా... 2లో



## గాంధీభవన్‌లో విభేదాల రచ్చ..!

**సమన్వయ సాధనకు ఏం చేయాలి?**

**కాంగ్రెస్‌ను గెలిపించేందుకు వ్యూహం ఏంటి?**

**సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో గంట భేటీ**

**రాజకీయ వ్యవహారాలు, ఎగ్జిక్యూటివ్ కమిటీల**

**సభ్యుల నుంచి అభిప్రాయాల సేకరణ**

**దిగ్విజయ్‌ను కలిసిన సీనియర్ నేతలు**

**ఠాగూర్, పీసీసీ చీఫ్ రేవంత్‌పై ఫిర్యాదు**

హైదరాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు): తెలంగాణ కాంగ్రెస్‌లో పంచాయితీని పరిష్కరించేందుకు అధిష్ఠానం దూతగా వచ్చిన దిగ్విజయ్‌సింగ్‌తన పని మొదలుపెట్టారు.

మిగతా... 2లో



## నాబార్డు సహకారం మరువలేనిది

**ఎన్నో అభివృద్ధి పనులకు ఆర్థిక తోడ్పాటు**

**గోదాంల నిర్మాణంతో ధాన్యం నిల్వకు అవకాశం**

**నాబార్డ్ సమావేశంలో మంత్రి హరీష్ రావు వెల్లడి**

హైదరాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నాబార్డు అందిస్తున్న సహకారానికి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ అమీర్‌పేటలో నాబార్డ్ ఆధ్వర్యంలో స్టేట్ క్రెడిట్ సెమినార్ కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు, సీఎస్ సోమేశ్‌కుమార్, ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2023-24 నాబార్డ్ క్రెడిట్ ప్లాన్ అవిష్కరించినందుకు అభినందనలు తెలిపారు. నాబార్డు అందిస్తున్న సహకారంతోనే ఎంతో వృద్ధి సాధ్యమైందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదాముల నిర్మాణం, చెరువుల పూడికతీత కార్యక్రమాలకు ఎంతగానో ఉపయోగ పడిందన్నారు.

మిగతా... 2లో

## తెలంగాణ ఏర్పడ్డ తరవాతే అభివృద్ధి

**పాలమూరులో వెయ్యపడకల ఆస్పత్రికి శంకుస్థాపన**


**కాంగ్రెస్‌లో ఎంతమంది ఉన్నా జిల్లా అభివృద్ధి జరగలేదు**

**మంత్రి హరీష్ రావు విమర్శలు**

మహబూబ్‌నగర్,డిసెంబర్22(ప్రజామంటలు): కాంగ్రెస్‌లో ఎంతో మంది జాతీయ నాయకులు ఉన్నా పాలమూరు జిల్లాకు చేసింది శూన్యమని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. 8 ఏళ్లలో 12 మెడికల్ కళాశాలల ఏర్పాటు తెలంగాణ

మిగతా... 2లో

### ప్రజానాడి




## ఉపాధి నిధులు ఖర్చు చేస్తే తప్పేంటి..?

**తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం కక్ష**

**రైతులకు కల్లాలు నిర్మించినా ఓర్వడం లేదు**

**కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి వేముల**

నిజామాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు): తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న దని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. రైతుల కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద కల్లాలు నిర్మించకుండా అడ్డుపడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.151 కోట్లు తిరిగి చెల్లించాలని కేంద్ర చెప్పడం దుర్మార్గమని విమర్శించారు. ఈ నిధులను ఎక్కడా దుర్వినియోగం చేయకపోగా,రైతులకు ఉపయోగపడేలా కల్లాలు నిర్మించామని అన్నారు. దీనిని కూడా కేంద్రం సహించలేక పోతున్నదని మండిపడ్డారు.



మిగతా... 2లో

## పాలమూరు-రంగారెడ్డిపై ఏపీ కేసు

**900కోట్ల భారీ జరిమానా విధించిన ఎన్జీటి**

హైదరాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు): పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 900 కోట్ల రూపాయల భారీ జరిమానా వేసింది. పర్యావరణ అనుమతులు తీసుకోకుండా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగిస్తూ.. కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నారని ఏపీ ప్రభుత్వం పిటిషన్ వేసింది. దీనిపై విచారించిన చెన్నై ఎన్‌జిటి పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు




నిర్మించినందుకు రూ. 300 కోట్ల జరిమానాను విధించింది. అలాగే పర్యావరణ నష్టపరిహారానికి రూ. 528 కోట్లు జరిమానా వేసింది. అటు దిండి ప్రాజెక్టులో పర్యావరణ నష్టపరిహారానికి రూ. 92.8 కోట్ల జరిమానా వేసింది. ఈ జరిమానాలన్ని మూడు నెలల్లో చెల్లించాలని ఆదేశించింది. జరిమానా మొత్తాన్ని కృష్ణా రివర్ మెనేజ్ మెంట్ బోర్డు దగ్గర జమ చేయాలని ఎన్జీటీ ఆదేశించింది. ఇక పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించింది.

# శాసనసభలో బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనుంది. టీఆర్ఎస్‌ను భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ కేంద్ర ఎన్నికల సంఘం డిసెంబర్ 8వ తేదీన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. పార్టీ మార్పునకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి కేసీఆర్‌కు అధికారికంగా లేఖ అందింది. ఆ మరుసటి రోజే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇక దేశ రాజధాని ఢిల్లీలోనూ ఈ నెల 14వ తేదీన బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించిన విషయం విదితమే.

# శ్రీనివాసరావు అవినీతిని బయటపెడతాం

(మొదటి పేజీ తరువాయి)

చెందిన దేవుడే కాపాడతాడంటూ చెప్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే టికెట్ కోసమే డీహెచ్ శ్రీనివాస్ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆక్షేపించారు. డీహెచ్ అవినీతిని త్వరలోనే నిరూపిస్తామని బండి సంజయ్ తెలిపారు. ప్రభుత్వ అధికారిగా ఉన్న డీహెచ్ శ్రీనివాస్.. క్రైస్తవం వల్లే కరోనా తగ్గిందని, క్రైస్తవం వల్లే భారత్ అభివృద్ధి చెందిందని మాట్లాడటం దారుణమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన డీహెచ్‌ను రోడ్లపై ఉరికించి ఉరికించి కొట్టినా తప్పులేదంటూ.. బండి సంజయ్ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై తీవ్ర విమర్శలు చేశారు. తమ కుటుంబంపై వస్తున్న అవినీతి ఆరోపణల దృష్టి మరల్చేందుకే కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని.. ఒకవేళ నెరవేర్చినట్టు నిరూపిస్తే తాను చెప్పు దెబ్బలకు సిద్ధమని బండి సంజయ్ సవాల్ విసిరారు.

# కల్లాల నిర్మాణంపై దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

రాద్ధాంతం చేస్తుందని విమర్శించారు. ఇంత మంచి కార్యక్రమం కోసం రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేసిన సహాయాన్ని ఉపాధి హామీ నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తు న్నందుకు, రాష్ట్రం పైన అసత్య ప్రచారం చేస్తున్నందుకు శుక్రవారం అన్ని జిల్లాల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నేతలకు మంత్రి పిలుపునిచ్చారు. కాగా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ కార్యక్రమాలకు అనుసంధానం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పదులసార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయినా కేంద్రం స్పందించలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు ప్రభుత్వం తరఫున పలుమార్లు కేంద్రానికి లేఖలు సైతం రాశామన్నారు. పార్టీ తరఫున కూడా తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించామని కేటీఆర్ చెప్పారు. వ్యవసాయ అనుబంధ పనులను ఉపాధి హామీకి అనుసంధానం చేయడం పక్కనపెట్టి మొత్తం పథకాన్ని నీరు కార్చేలా అనేక షరతులు, కోతలను కేంద్ర ప్రభుత్వం కొత్తగా చేర్చిందన్నారు. గ్రామాలలో కొవిడ్ కష్టకాలం తర్వాత ఉపాది అవకాశాలు తగ్గాయని, గ్రామీణ అర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుం టున్నా, కేంద్రం మాత్రం ఉపాధి హామీకి నిధులు తగ్గిస్తూ వస్తున్నదని విమర్శించారు. మరోపైపు పెరిగిన ఎరువులు పెట్రోల్ ధరలు, ఇతర ఖర్చుల పెరుగుదల వలన వ్యసాయరంగం పంట పెట్టుబడులు పెరుతున్నాయని, కనీసం ఇప్పుడైన రైతులను అదుకునేందుకు వ్యవసాయంతో ఉపాధి హామిని అనసంధానం చేయాలని డిమాండ్ చేశారు.

# గాంధీభవన్‌లో విభేదాల రచ్చ..!

(మొదటి పేజీ తరువాయి)

గురువారం గాంధీభవన్‌లో పార్టీ నేతల వాదనలు, అభిప్రాయాలను సావధానంగా విన్నారు. ఉదయం 10.30 గంటలకు గాంధీభవన్‌కు వచ్చిన ఆయన.. రాత్రి వరకూ నేతలకు సమయం ఇచ్చి, వారు చెప్పిందంతా ఓపిగ్గా ఆలకించారు. ఒక్కో నేతతో ముఖాముఖి మాట్లాడిన దిగ్విజయ్.. వారు చెప్పింది వినడానికే ప్రాధాన్యం ఇచ్చారు. టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కార్యనిర్వాహక అధ్యక్షులు దిగ్విజయ్‌సింగ్‌కు తమ వాదనలు, అభిప్రాయాలను వినిపించారు. ఈ సందర్భంగా దిగ్విజయ్.. "అసలు మీ సమస్య ఏంటి? మీరు సూచించే పరిష్కారం ఏంటి? పార్టీలో సమన్వయానికి ఏం చేస్తే బాగుంటుంది?" వంటి ప్రశ్నలు సంధించారు. కొందరు నేతలనైతే 2023 ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు మీరు సూచించే వ్యూహం ఏమిటని ప్రశ్నించారు. అయితే సీఎల్పీ నేత భట్టివిక్రమార్కతో దిగ్విజయ్ గంటకుపైగా భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అలాగే వీహెచ్, మహేశ్వర్‌రెడ్డి తదితర అసంతృప్త నేతలూ దిగ్విజయ్‌ను కలిసి తమ అభిప్రాయాలు చెప్పారు. అసంతృప్త సీనియర్లు ప్రధానంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిల వ్యవహార శైలిని తప్పు పడుతూ నివేదికలు సమర్పించినట్లు తెలిసింది. పార్టీ కమిటీల కూర్పులో సీఎల్పీ నేత భట్టివిక్రమార్క భాగస్వామ్యం లేదని, ఈ విషయంలో సమన్వయం చేయాల్సిన ఠాగూర్ సైతం మౌనం వహిస్తున్నారని చెప్పినట్లు సమాచారం. సీనియర్ నేతలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, దీన్ని ప్రస్తావించడంతో ఈరవత్రి అనిల్‌తో కోవర్టులంటూ మాట్లాడించారని ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే రేవంత్ వర్గం నేతలూ తమ వాదనలు వినిపించారు. ఆరేళ్ల నుంచీ పార్టీ పట్ల అంకిత భావంతో పని చేస్తున్నా వలస నేతలంటూ మాట్లాడడం పట్ల తాను మనస్తాపం చెంది పీసీసీ పదవులకు రాజీనామా చేసినట్లుగా దిగ్విజయ్‌కు సీతక్క వివరించారు. తాము పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే తప్పు పట్టాలి కానీ.. వలస వాదులని మాట్లాడడమేంటని ప్రశ్నించారు. దిగ్విజయ్‌ను కలిసి అభిప్రాయం వినిపించిన ఎక్కువ శాతం మంది నాయకులు.. పార్టీ నేతల మధ్య సమన్వయం లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ కూడా బలంగానే ఉందని, నాయకుల మధ్య సమన్వయం లేకపోవడమే పెద్ద సమస్య అని అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు మరికొద్ది నెలలు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో త్వరితగతిన పార్టీని గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.

కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఎవరూ లేరని, అది అపోహ మాత్రమేనని జానారెడ్డి అన్నారు. దిగ్విజయ్ సింగ్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దిగ్విజయ్‌తో సమకాలీన రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై చర్చించామని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క చెప్పారు. రాష్ట్రంపై, సీనియర్ నేతలపై దిగ్విజయ్‌కు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. ఎవరు ఎలా పనిచేస్తారన్న విషయమూ ఆయనకు తెలుసని చెప్పారు. పార్టీలో పంచాయితీ సహజమని.. ఒరిజినల్, వలస అంటూ ఎవరూ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదని రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. కాంగ్రెసలోనే కాదని, అన్ని పార్టీల్లోనూ పంచాయితీలుంటాయని చెప్పారు. కమిటీల్లో పొరపాట్లు జరగడం సహజమని, వాటిని సరిదిద్దుకోవాలని బలరాం నాయక్ అన్నారు. అందరినీ సంప్రదించి కమిటీలు వేస్తే సమస్య వచ్చేదే కాదన్నారు.

# కోవిడ్ కొత్త వేరియంట్‌పై కేంద్రం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ గురువారం పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రకటన చేశారు. కొవిడ్ పరిస్థితిపై ఓ కన్నేసి, ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త వేరియంట్లను సకాలంలో గుర్తించేందుకు జీనోమ్ సీక్వెన్సింగ్ పెంచాలని రాష్ట్రాలను కోరినట్లు పేర్కొన్నారు. భయాందోళన వద్దన్నారు. గత కొన్ని రోజులుగా ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నా భారత్‌లో కేసులు తగుతున్నాయన్నారు. చైనాలో కొవిడ్ కేసులు, మరణాలను గమనిస్తున్నా మన్నారు. దేశంలో అంతర్జాతీయ విమానాశ్రయాలకు వచ్చే ప్రయాణీకు లకు ర్యాండమ్‌గా ఆర్టీ పీసీఆర్ నమూనాలను సేకరిస్తున్నామన్న ఆయన.. మహమ్మారిని ఎదుర్కొనేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. కొవిడ్ పరిస్థితిని నిర్వహించడంలో ఆరోగ్యశాఖ చురుగ్గా పని చేస్తుందని, మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆర్థిక సహాయం అందించిందన్నారు. ఇప్పటి వరకు దేశంలో 220 కోట్ల డోసులు వేశామని, పండుగ సీజన్, న్యూ ఇయర్ నేపథ్యంలో ప్రజలు మాస్కులు ధరించేలా చూసుకోవాలని, శానిటైజర్లు ఉపయోగించాలని, బూస్టర్ డోస్‌పై అవగాహన కల్పించడంతో పాటు భౌతికదూరం పాటించేలా చూడాలని రాష్ట్రాలకు సూచించినట్లు వివరించారు.



# నాబార్డు సహకారం మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కేసీఆర్ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నారన్నారు. దేశంలో ఆయిల్ పామ్‌ను భారీగా దిగుమతి చేసుకుంటున్నామని.. ఆయిల్ పామ్‌కు నాబార్డు సహకారం కావాలని కోరారు. ఆయిల్ పామ్‌తో రైతులకు మంచి



ఆదాయం వస్తుందని, 8లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని సీఎం కేసీఆర్ తెలిపారన్నారు. రైతులు ఈ పంటను సాగు చేసేలా ప్రోత్సహించాలని కోరారు. వరిసాగు రాష్ట్రంలో భారీగా పెరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి ఏంది అంటే ఇతర రాష్ట్రాల నుంచి మగ కూలీలు వచ్చి ఇక్కడ నాట్లు వేస్తున్నారన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటు చేశామని, పారిశ్రామిక వేత్తలకు భూములు ఇస్తున్నామని, దీంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్లకు నాబార్డు ప్రోత్సహం అందించాలన్నారు. సీఎస్ సోమేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ దార్శనికతతో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో గోదాంల నిర్మాణానికి నాబార్డు అండగా నిలిచిందని, దాంతో రాష్ట్రంలో గోదాముల నిర్మాణం పూర్తి చేశామన్నారు. గోదాముల నిర్మాణంతో రెండుకోట్ల టన్నుల వరిధాన్యం నిల్వ చేయడంతో పాటు మందుబస్తాలను నిల్వ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిషన్ కాకతీయ, ఇరిగేషన్ ప్రాజెక్టులకు నాబార్డుతో కలిసి పని చేశామని, మంచి పలితాలు వచ్చాయన్నారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులైన డ్రిప్ ఇరిగేషన్, స్పిం÷-రక్లర్ రైతులకు సబ్సిడీని ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 46వేల చెరువులు ఉన్నాయని, 46వేల చెరువుల కింద 26 లక్షల ఎకరాల



సాగు అయ్యేది కానీ.. ఉమ్మడి రాష్ట్రంలో 9 లక్షల ఎకరాలకు పడిపోయింది రాష్ట్రం వచ్చాక మళ్ళీ సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. తెలంగాణ అనేక పథకాలను ఇవాళ కేంద్రం కాపీ కొడుతోందన్నారు. మిషన్ కాకతీయ పథకంతో అనేక అద్భుతాలు చూశామని, రైతులకు నేరుగా డబ్బులు ఇచ్చే పథకం రైతుబంధు అమలు చేస్తున్నది ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ, సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. ఈ నెల 28 నుంచి పదో విడుతలో రైతుల ఖాతాల్లో రైతుబంధు సాయం జమ చేయనున్నట్లు చెప్పారు. కరోనా వచ్చిన సమయంలో జీతాలు ఆపినా రైతుబంధు మాత్రం ఆపలేదన్నారు. ఈ పథకాన్ని కేంద్రం కాపీ కొట్టి పీఎం కిసాన్ పేరుతో అమలు చేస్తుందన్నారు. వ్యవసాయరంగంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని, తద్వారా ఇవాళ దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. జీఎస్ డీపీలో వ్యవసాయరంగం వాటా 19శాతమని, రాష్ట్ర వ్యవసాయ వృద్ధి రేటు 10శాతం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ వృద్ధి రేటు 3శాతమేనని అన్నారు.



# తెలంగాణ ఏర్పడ్డ తరవాతే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక రాష్ట్రంతోనే సాధ్యమయ్యిందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్‌లో వెయ్యి పడకల ఆధునిక ఆస్పత్రికి హరీష్ రావు శంకుస్థాపన చేశారు. నర్సింగ్ కళాశాలకు రూ.50 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. పాలమూరు జిల్లాలో క్యాథలాబ్, క్యాన్సర్ విభాగాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

జిల్లాకు బీఎస్సీ పారమెడికల్ కళాశాల మంజూరు చేసి 6 కోర్సులకు ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభిస్తామని మంత్రి హరీష్ రావు చెప్పారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని పీహెచ్‌సీల్లో 969 వైద్యులకు పోస్టింగులు ఇస్తామన్నారు. అలాగే.. జనరల్ ఆస్పత్రి, బోధనాస్పత్రిలో 1146 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని హరీష్ పేర్కొన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని ఆయన అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. కేంద్రంలో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర వహిస్తుందన్నారు. తెలంగాణ పై కేంద్రానికి ప్రేమ ఉంటే



కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయహోదా ఇవ్వకుండా బీజేపీ మోసం చేస్తోందని ఆయన ఫైర్ అయ్యారు. మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని మర్లు లో 70 లక్షల రూపాయల తో నూతనంగా నిర్మించనున్న అఅ రోడ్డు నిర్మాణానికి సహచర మంత్రి హరీష్ రావు గారితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నే శ్రీనివాస్ రెడ్డి, డా. లక్ష్మారెడ్డి, అల వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నర్సింలు, కౌన్సిలర్ అనంత రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కరోనా ఆంక్షలు సాకు మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)

చూపిస్తున్న ఒక సాకు మాత్రమేనని కేంద్రంపై మండిపడ్డారు. తన చయాత్రను చూసి భయం పట్టుకుందన్నారు. దీనిని ఆపేందుకు సాకు చూపారని అన్నారు.అయితే తాను తలపెట్టిన ఈ యాత్ర కాశ్మీర్ వరకు కొనసాగుతుంది. ఇది వారి(బిజెపి) కొత్త పన్నాగం, కరోనా వస్తోంది యాత్రను ఆపేయండీ అంటూ నాకు లేఖ రాశారు. ఇవన్నీ యాత్రను ఆపేందుకు చూపుతోన్న సాకులు మాత్రమే. వారు ఈ దేశం బలం, నిజానికి భయపడుతున్నారు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత్ జోడోయాత్రకు అంతరాయం కలిగించేందుకు ఆకస్మికంగా కరోనా చర్యలను తెరపైకి తీసుకొచ్చారంటూ కాంగ్రెస్ ప్రచార విభాగం ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్ పేర్కొన్న సంగతి తెలిసిందే. జైరాం రమేష్ వ్యాఖ్యానించిన కొన్ని గంటల అనంతరమే హర్యానాలోని నుహ్ ప్రాంతంలో రాహుల్‌గాంధీ మీడియా సమావేశంలో ఇదే విధంగా వ్యాఖ్యానించడం గమనార్హం.

# బీజేపీతో పొత్తుకే బాబు డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

అని విమర్శించారు. పెంచిన విద్యుత్తు చార్జీలు తగ్గించాలంటూ ఉద్యమం చేస్తే బషీర్‌బాగ్‌లో రైతులను కాల్చి చంపిన ఘన చరిత్ర ఆయనదని, సాగునీటి ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణను ఎండబెట్టడమే కాకుండా.. రైతాంగాన్ని నిండా ముంచారని, ఎన్‌కౌంటర్ల పేరిట యువతను మట్టుబెట్టారని ధ్వజమెత్తారు. "చంద్రబాబుది భస్మాసుర హస్తం. ఆయనతో పెట్టుకుంటే మాటాషే. తెలంగాణపై ఆయనది సవతి తల్లి ప్రేమ" అని దుయ్యబట్టారు. తెలంగాణలో తిరుగుతున్న ఆంధ్రా ప్రాంత పార్టీల నాయకులంతా బీజేపీ వదిలిన బాణాలేనని మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, షర్మిల బీజేపీ వదిలిన బాణాలేనని అన్నారు. దేశంలోనే అత్యంత సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ సంపదను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మోదీతో ఒప్పందం చేసుకుని చంద్రబాబు తిరిగి తెలంగాణలో ప్రవేశించారన్నారు. తెలంగాణపై ప్రేమ ఉంటే పోలవరం ముంపులో ఉన్న ఏడు మండలాలను తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. పార్టీని వీడిన తెలుగు తమ్ముళ్లంతా రావాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారని, తెలంగాణకు వ్యతిరేకమైన ఆయన పార్టీలోకి ఎవరూ వెళ్లరని చెప్పారు. ఆంధ్రా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆహ్వానిస్తున్నారని, అక్కడ బీఆర్ఎస్ పోటీలో ఉంటుందని చెప్పారు. చంద్రబాబు వల్లే ఖమ్మం జిల్లాకు అన్యాయం జరిగిందని, పోలవరం కోసం తెలంగాణకు చెందిన ఏడు మండలాలను గుంజుకున్నారని మంత్రి పువ్వాడ అజయ్ ఆరోపించారు. 440 మెగావాట్ల సీలేరు జల విద్యుత్ కేంద్రాన్ని ఏపీకి తీసుకు వెళ్లారని, ఖమ్మంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునైనా కట్టినట్లు చంద్రబాబు నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని అన్నారు. ఖమ్మం కరకట్టను చంద్రబాబు పూర్తి చేసి ఉంటే మొన్న భద్రాచలంలో వరదలు వచ్చేవి కావన్నారు. చంద్రబాబు సభకు ఏపీ నుంచి జనాలను తరలించారని విమర్శించారు. నిరుద్యోగుల పొట్ట కొట్టింది.. ప్రభుత్వ ఉద్యోగులను రాచి రంపాన పెట్టింది చంద్రబాబేనని మంత్రి వి.శ్రీనివాసగౌడ్ విమర్శించారు. తెలంగాణ పదాన్ని గతంలో నిషేధించారని, ఆయన మాటలకు ఇక్కడి ప్రజలు మోసపోరని అన్నారు. కేసీఆర్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ రకరకాల ప్రయోగాలు చేస్తోందని, ఆ పార్టీ పంపుతున్న నేతల జాబితాలో బాబు కూడా చేరిపోయారని అన్నారు.

**హైటెక్ సిటీ వద్ద మంచినీళ్లకూ దిక్కులేదు: సబిత**

ముఖ్యమంత్రి పదవి నుంచి చంద్రబాబు దిగిపోయే నాటికి హైటెక్ సిటీ వద్ద మంచినీళ్లకూ దిక్కు లేదని మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. అప్పటికి శేరిలింగంపల్లి ప్రాంతంలో డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ సరిగ్గా లేవని తెలిపారు. "ఒక్క బిల్డింగ్ కట్టి మొత్తం నేనే అభివృద్ధి చేశానంటే ఎలా? అభివృద్ధి గురించి ఎవరికి వాళ్లు గొప్పలు చెప్పుకోవడం సరికాదు" అని విమర్శించారు.

**తెలంగాణలో చంద్రబాబును ఆదరించరు: ఎమ్మెల్సీ కవిత**

తెలంగాణలోకి టీడీపీని మళ్లీ తీసుకు రావాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్ని ప్రయత్నాలు చేసినా.. ప్రజలు ఆదరించరని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. "చంద్రబాబు ఏం చేశాడో ఈ ప్రాంత ప్రజలకు తెలుసు. గతంలోనే తెలంగాణలో టీడీపీని ప్రజలు తిరస్కరించారు. మళ్లీ రావాలని చంద్రబాబు ఉవ్విళ్లూరుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే టీడీపీ భూస్థాపితమైంది. చంద్రబాబు రాజకీయాలు ఇక్కడ నడవవు" అని వ్యాఖ్యానించారు. చుక్కలు ఎన్ని ఉన్నా చంద్రుడు ఒక్కడేనని, రాష్ట్రంలో ఎన్ని పార్టీలు వచ్చినా.. సీఎం కేసీఆర్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. టీడీపీతోపాటు ఏ పార్టీలు వచ్చినా బీఆర్ఎసకు నష్టం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.19 లక్షల కోట్లు మాఫీ చేశామని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

# ఉపాధి నిధులు ఖర్చు చేస్తే తప్పేంటి..?

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో మంచిపనులను కూడా కేంద్రం గుర్తించడం లేదన్నారు. నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, గణెళిశ్ గుప్తాతో కలిసి మంత్రి ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రైతుబంధు కింద ఇప్పటివరకు ప్రభుత్వం రూ.57 వేల కోట్లు, రైతు బీమా కింద రూ.4648 కోట్లు చెల్లించిందని తెలిపారు.ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలోనే ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రూ.లక్షా 7 వేల కోట్లతో ధాన్యం కొంటున్నామని చెప్పారు. ఏడేండ్ల కాలంలో రైతుల కోసం సీఎం కేసీఆర్ రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాకు మాత్రం కేంద్రం ఎఆర్‌జీఎస్ కింద కల్లాలు మంజూరు చేస్తున్నదని వెల్లడించారు. రైతుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో శుక్రవారం రైతు మహా ధర్నా నిర్వహిస్తామన్నారు. బీఆర్ఎస్ అంటేనే భారత రక్షణ సమితి అని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. బండి సంజయ్, ధర్మపురి అరవింద్ రాష్ట్రానికి పట్టిన చీడ పురుగులని విమర్శించారు. ఒకరేమో జోకర్, మరొకరేమో ఫేకర్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ నాయకులు తెలంగాణకు పట్టిన పీడ అని ఫైరయ్యారు. నిజామాబాద్ జిల్లాకు అరవింద్ యాక్సిడెంటల్ ఎంపీగా ఎన్నికయ్యాడన్నారు.కారు పోతే కారు.. బండి పోతే బండి ఇస్తామన్ని బండి సంజయ్ ఎక్కడున్నాడని ప్రశ్నించారు. అరవింద్ ఇస్తానన్న పసుపు బోర్డు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురాలన్నారు. గల్లీలో మేమే.. ఢిల్లీలో మేమ అంటూ వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో, కేంద్రంలో అధికారం చేపట్టేది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టం చేశారు.

# లక్ష్మీనరసింహ స్వచ్ఛంద సేవా సంస్థ స్ఫూర్తితో

**ధర్మపురి డిసెంబర్ 22 (ప్రజా మంటలు):** రంగ హరినాథ్, నాగలక్ష్మి ల కుమారుడు రంగ అభిజిత్ తన జన్మదినాన్ని నిరాడంబరంగా జరుపుకొని ఆ డబ్బులతో ఒక నిరుపేద కుటుంబానికి నెలరోజులు సరిపోయే కిరాణా వస్తువులు, దాదాపు రూ.2000విలువైన సామాగ్రిని అందించి నేడు విచ్చలవిడిగా దుబారా ఖర్చులు చేస్తున్న చాలా మందికి ఒక మంచి



ఆదర్శాన్ని చూపాడు. దుబారా,అనవసర ఖర్చులు తగ్గించి ఆదర్శాన్ని ప్రోత్సహించిన హరినాథ్ దంపతులకు అభినందనలు. అలాగే తండ్రి ఆలోచనలకు తగ్గట్టుగా తన అభిజిత్ తన పుట్టినరోజుని నిరాడంబరంగా జరుపుకొని ఒక పేదకుటుంబానికి నిత్యావసరాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయం.

## ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు

**చిగురుమామిడి డిసెంబర్ 22 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్,ప్రిన్సిపల్ అప్పాల సమ్మయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన రామానుజన్ గొప్ప గణిత శాస్త్రవేత్తగా ఎదిగి భారతదేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటారు అని పిల్లలు వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఇందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆశిష్ గోలే మరియు ఫీల్డ్ ఆఫీసర్ పోతన చారి పాల్గొని మన నిత్య జీవితంలో గణితం ఎంతో ఉపయోగ పడుతుందని గణితంను ఇష్టంగా నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లలు గణిత ప్రతిజ్ఞ చేశారు.

## ఎస్ఎస్ఎస్ఎం హైస్కూల్, శ్రీవాణి కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు

**జగిత్యాల డిసెంబర్ 22 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ ఎస్ ఎం డి జే హై స్కూల్ శ్రీ వాణి సహకార జూనియర్ కళాశాలలో శ్రీనివాస రామానుజన్



జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాలైన గణిత అంశాలను ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శనలోని అంశాలను విద్యార్థులను అడిగి విషయాన్ని రాబట్టారు ఎంఈఓ గాయత్రి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. రాజేందర్, బాబురావు, శ్రీనివాస్ చారి, అధ్యాపక బృందం జే. రంగారెడ్డి, పత్తిపాక రమేష్, జగన్ మహేష్, సురేందర్ ఎన్. జ్యోతి, అరవింద, మాధురి, రాజేంద్ర శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈఓ గాయత్రి మాట్లాడుతూ.... ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి బయటకు వస్తుందని అన్నారు. ప్రదర్శనలో వివిధ అంశాలను ప్రదర్శించిన విద్యార్థులను మండల విద్యాధికారిణి అభినందించారు.

## పీవీ స్మృతి వనం పనుల హామీలు నెరవేర్చాలి

### ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి

**భీమదేవరపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు అమలుపరచాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల






వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ స్వగ్రామం వంగరలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. సుమారు 11 కోట్లతో పీవీ స్మృతివనం, మ్యూజియం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కానీ ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదని అన్నారు. గ్రామ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ మారుస్తామని ఇచ్చిన హామీ అలానే ఉందన్నారు. హనుమకొండ సిద్దిపేట రహదారిలో కస్తూరిబా పాఠశాల వద్ద స్వాగత తోరణం, వంగర వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ఇంతవరకు ప్రారంభించలేదని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోషకాహార పానీయం

### పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల 22 డిసెంబర్ (ప్రజామంటలు):** శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి అధ్వర్యంలో జగిత్యాల పట్టణ గర్ల్స్ హైస్కూల్ లో విద్యార్థులకు ఉచిత ఉదయపు



పోషకాహార పానీయం రాగి జావ పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుక్క నవీన్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ రీజినల్ హెడ్ ఊటూరి శ్రీకాంత్, సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, రాజశేఖర్, ఉమాపతి, భూమేశ్వర్, ప్రిన్సిపల్ చంద్ర కళ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన తెలుగు అచ్చమైన తెలుగుదనంకై ఆరాటపడ్డ ఆనాటి కవి, ఉపాధ్యాయులు గంగం సిద్దారెడ్డి

ఒక కోణంలో ఉపాధ్యాయుడిని చూస్తాం, మరో కోణంలో ఒక కవి కనిపిస్తాడు.మరొక కోణంలో ఒక దాతగా చెప్పుకుంటాం. ఇంకో కోణంలో ఉపాధ్యాయులు కుటుంబంగా భావిస్తాం. ఆ కుటుంబమే గంగం సిద్దారెడ్డి. 9 యేండ్ల క్రితం దివి నుండి భువి కెగిన తాను చూపిన మార్గం నేటికి చిరస్మరణీయం. గంగం సిద్దారెడ్డి కవి, తెలుగు భాషా పండితులు, 39 సంవత్సరాల సుదీర్ఘ కాలం ప్రభుత్వ ఉపాధ్యాయుడి పలు పాఠశాలలో పాఠాలు బోధించారు. ఎంతో మంది మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన మంచి తెలుగు మాస్టర్ సిద్దారెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయబడ్డారు.నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సిద్దారెడ్డి గంగం వెంకట్రాంరెడ్డి, యశోద పుణ్య దంపతులకు 1949 ఏప్రిల్ ఒకటిన జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలో సిద్దేశ్వర స్వామి వరప్రసాదముగా జన్మించారు. చిన్ననాటి నుండే కష్టపడే తత్వం పట్టుదల గల వ్యక్తిగా పేరు అపాదించుకున్నారు. తెలుగు మీద ఉన్న మక్కువతో బిఓఎల్ పూర్తి చేశారు. తెలుగులో మంచి పట్టును సాధించారు. గొప్ప గొప్ప పద్యాలు, కవితలు, పేరడీ పాటలు అనేకం రచించి స్వరపరిచి మృదుమధురంగా గానం చేసేవారు . ఎందరో ఉపాధ్యాయుల పదవీవిరమణ కార్యక్రమంలో సన్మాన పత్రాలు రచించి వారికి అంకితం ఇచ్చేవారు. 1968లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమింపబడిన తరువాతనే గోపికను వివాహం చేసుకున్నారు. సిద్దారెడ్డి తన ఇష్ట దైవం కొడవటూరి సిద్దేశ్వర స్వామి చరిత్ర తెలుపుతూ అక్కడి మహిమలను వివరిస్తూ "సిద్దేశ్వర స్వామి చరిత్ర "పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని 2007 మార్చిన పదవి విరమణ నాడు ఘనంగా ఆవిష్కరించారు. సామాజిక రుగ్మతలను మాపు చేయడానికి అనేక కవితలను సృజించేవారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థాన్ని పురస్కరించుకొని పలు పాఠశాలల్లో వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేసి విద్యార్థులను ఎంతగానో ప్రోత్సాహించేవారు.తాను ఒనమాలు దిద్దిన చదువు బడికి పాఠశాలకు కొంత భూదానం చేసిన దాత గంగం సిద్దారెడ్డి. ముగ్గురు కుమార్తెలు ఉపాధ్యాయురాలు రాణిస్తున్నారు. వీరిది ఉపాధ్యాయులు కుటుంబం అనడంలో అతిశయోక్తి లేదు. ఈ నేపథ్యం ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం, సామాజిక బాధ్యతను మరింత ఇనుమడింప జేస్తుంది. గంగం సిద్దారెడ్డి స్వగ్రామము కొడవటూరు అయినప్పటికీ జనగామ లోనే స్థిరపడ్డారు. తెలుగు భాషను అభివృద్ధి పరుస్తూ పిల్లలందరికీ నేర్పించాలని, స్వచ్ఛమైన తెలుగును అచ్చమైన తెలుగుదనాన్ని నిత్యం పిల్లల మదిలో నింపాలని ఆతృత,ఆరాటం అమితంగా కనిపించేది. ఉమ్మడి వరంగల్ జిల్లా నాటి కలెక్టర్ శాలిని మిశ్రా తో సన్మాన, సత్కారాలు అందుకున్నారు. భాషా పండితుల సంఘం అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేశారు. ఎందరో పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని తోచిన సహాయం అందిస్తూ ఉన్నత విద్యకు సూచనలు చేసేవారు. సిద్దారెడ్డి 2013 డిసెంబర్ 23న తన 64వ ఏటా ఒక రోడ్డు ప్రమాదంలో అకాల మృత్యువాత పడి విషాదాన్ని మిగిలించారు. తండ్రి ఆశయాలు, ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్ళె క్రమంలో కుమారుడు లక్ష్మణ్ రెడ్డి , కూతుళ్లు మమత, కవిత, హరితలు సఫలీకృతులౌతున్నారు.



సిద్దారెడ్డి కృషి నేటి తరానికి ఆచరణీయం.

(డిసెంబర్ 23న కవి గంగం సిద్దారెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ఈ వ్యాసం)

గుడికందుల కృష్ణ, ప్రజామంటలు రిపోర్టర్
జనగామ. 9440973305

## గుడిసె వాసులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### సి.పి.యం. మండల కార్యదర్శి డిమాండ్

**చిల్పూర్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మండలంలోని రాజవరం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమీటి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత 21 రోజుల నుండి వివిధ దశాల వారీగా పోరాటం చేస్తున్న గుడిసె వాసులకు మద్దత్ గా సిపియం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడుతూ.... జిల్లాలో అనేకమైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతము ఐపోతున్నాయి. జిల్లాలో అనేక మైన మంది నిరుపేదలు ఉండడానికి ఇండ్లు లేక కొంతమంది పురిగుడిసెలు వేసుకొని ఉంటున్నారు. కొంతమంది చాలి చాలని జీవితం గడుపుతు కిరాయిలకు ఉంటున్న పరిస్థితులు ఉన్నాయి కాని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రతిరోజు ఏదో ఒక్క కార్యక్రమం చేస్తున్నాం అని గొప్పలు చెప్పుడు తప్ప చేసేది ఏమీలేదు తెలంగాణ ఏర్పాడి తరువాత తెలంగాణ ప్రజలు బంగారం లాగా బ్రతుకుతారు అని ఎన్నికల ముందు ఎన్నో కళ్ళబోల్లి మాటలు చెప్పి అందరికి డబుల్ బెడ్రుమ్ కట్టిస్తామని అల్లుడు వస్తే పడుకోవడం కోసం ఇండ్లు లేవని గొప్పలు చెప్పారు అది ఆశ్చరనాలో సాధ్యం కాలేదు ప్రభుత్వం వెంటనే స్పందించి రాజవరం గ్రామ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి ఇండ్లు కట్టివ్వాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. వారికీ ఇండ్లు కట్టించే వరకు పోరాటం చేస్తున్న గుండెవాసులకు చిల్పూర్



మండల మండల కమీటి (సిపియం) పార్టీ పోరాటాలకు పూర్తిగ మద్దత్ ఇస్తామని అన్నారు. ఇక నుండి దాశాల వారిగా ఉద్యమం చేస్తామని అన్నారు స్థానికి జెడ్పీటిసి వెంటనే స్పందించి గుడిసెవాసులకు మద్దత్ గా నిలవాలని వారికీ ఇండ్ల పట్టాలు ఇపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎడ్ల ప్రశాంత్, ఇరుగు ఎల్లయ్య, గంగరపు విష్ణు, ఇరుగు రాజమ్మ, ఎడ్ల శ్రీనివాస్, చిలుక లక్ష్మి, రాధిక, ఎడ్ల అనిత పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు.

**భీమదేవరపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో.....**

ఉపాధ్యాయులు, విద్యార్థులు గణిత మేధావి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గణితానికి సంబందించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులను విద్యార్థులు పూల దండలతో ఘనంగా సత్కరించుకున్నారు. అనంతరం విద్యార్థులందరికీ అరటిపండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, ఎల్లన్న, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్, సుఖన్య, సుధారాణి, రాజేశ్వరి, ఉమ, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

**ముల్కనూర్ ఎస్.ఆర్.టి. కళాశాలలో....**

స్థానిక ఎస్ఆర్టి కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ఏదులాపురం మొగిలి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది హరికృష్ణ, రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

**ముల్కనూర్ ఏకేవీఆర్ కళాశాలలో...**

స్థానిక ఏ.కె.వి.ఆర్. జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో నేషనల్ మ్యాథమెటిక్స్ డే వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ల



కుమారస్వామి, శనిగరం ఐలయ్య, పుల్ల అరుణ, రెంటాల సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిలో గణిత్ మేళా - 2K22

**జగిత్యాల డిసెంబర్ 22 ( ప్రజామంటలు):** పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ లో నేడు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను గణిత్ మేళా - 2K22 పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 3 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు విద్యార్థులు దాదాపు 360 పై చిలుకు గణిత ప్రదర్శనలు చేశారు. విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించిన పిదప ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విద్యార్థులతో ముచ్చటిస్తూ చిన్నతనంలో ఆయన కూడా గణితంలో ఫెయిల్ అయ్యానని అదే విధంగా పట్టు వదలకుండా కష్టపడి చదివి డాక్టర్ అయ్యి ఇప్పుడు ఈ విధంగా మీ ముందు ఉండటానికి శ్రీ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర కూడా ఆదర్శ ప్రాయమని అన్నారు. విద్యార్థులు కూడా ఓటమిలో నిరాశ చెంద కుండా కష్టపడి చదివి ఓటమినీ కూడా తమ గెలుపు బాట గా మార్చుకోవాలని సూచించారు. ఈ నేల 4 వ తేదీన జ్యోతి ఎస్టిఏఆర్టి- 2K22 పేరున నిర్వహించిన మాథ్స్ ఒలింపియాడ్ విజేతలకు నగదు బహుమతి, ప్రశంస పత్రం మరియు జ్యూట్ బ్యాగ్ లను అంద చేశారు. ఈ కార్యక్రమంలో



అధిక సంఖ్యలో పాల్గొన్న తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి ఇంత గొప్ప ఎత్తున ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందకరం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, సుమన్ రావు, అజిత రావు, రజిత రావు మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మోడల్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్గా కుమార్

**భీమదేవరపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో నూతన ప్రిన్సిపల్ గా బండ కుమార్ గురు వారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సస్పెండ్కు గురైన ప్రణయ్ కుమార్ స్థానంలో ఇంచార్జి ప్రిన్సిపల్ గా కుమార్ ను నియమించినట్లు జిల్లా విద్యాధికారి అబ్దుల్ హాయ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ మాట్లా డుతూ. విద్యార్థుల సమస్యలు ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు.



## సింగిల్విండో ఆధ్వర్యంలో 3,259 మంది రైతుల నుండి ఒక లక్ష 62,907.4 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు

### సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి

**చిగురుమామిడి డిసెంబర్ 22 ( ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సింగిల్విండో ఆధ్వర్యంలో ఒక లక్ష 62,907.4 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని ఈ ఖరీఫ్ సీజన్లో కొనుగోలు చేసినట్లు సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. సింగిల్విండో ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలంలోని 12కొనుగోలు కేంద్రాల్లో 3,259 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశామని సంతోషం వ్యక్తం చేశారు.ప్రభుత్వ మద్దతు ధర 2060 రూపాయలతో ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన రైతులకు విడతలవారీగా డబ్బులు జమ అవుతున్నట్లు పేర్కొన్నారు. మిగతా రైతులకు కూడా త్వరలోనే డబ్బులు అకౌంట్లో జమ అవుతాయని వివరించారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు, జిల్లా కలెక్టర్ కు, అదనపు కలెక్టర్ కు, సివిల్ సప్లై డిఎం, డీఎస్ఓ, డిసిఓ లకు, మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సహకరించిన సింగిల్ విండో పాలకవర్గ సభ్యులకు, విండో సిబ్బందికి , రైతులకు, ట్రాక్టర్ యజమానులకు మరియు హమాలీ సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## క్షయ వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 22 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ రాజేందర్ ఆదేశాల మేరకు డబ్బా గ్రామంలో ఆక్టివ్ కేస్ (టిబి) డిటెక్షన్ (తెమడపరీక్ష) క్యాంపును నిర్వహించారు. ఇందులో 20 మంది



నుండి క్షయ అనుమానిత లక్షణాలు గల వారి తెమడ పరీక్ష నమూనాలను సేకరించి ట్రూ నాట్, మెట్ పెల్లి పరీక్షకు పంపించడం జరిగింది. క్షయ వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో వెంకటేశం హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ.... వ్యాధి లక్షణాలను వివరిస్తూ రెండు వారాలపై బడి దగ్గు, సాయంత్రం పూట జ్వరము, ఆకలి మందగించడం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్నవారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లయితే తెమడ పరీక్షలో క్షయ నిర్ధారణ అయినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రి నుండి డాట్స్ ద్వారా ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. శ్రీ ఆంజనేయులు సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ మాట్లాడుతూ.... క్షయ వ్యాధిగ్రస్తులకు అందించే నిక్షయ్ పోషణ్ యోజన గూర్చి వివరించారు. అలాగే క్షయ వ్యాధితో బాధపడుతున్న వారికి పౌష్టిక ఆహారం కొరకు సహాయం అందించడానికి నిక్షయ మిత్ర ప్రాముఖ్యత గురించి గ్రామ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్ మరియు గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు సహకరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రియాజ్ ఎస్.టి, ఎల్.ఎస్, ఏఎన్ఎం లు మహేశ్వరి, రాజమణి, మరియు ఆశలు రజిత, జ్యోతి ,వనిత, రేణుక, పంచాయతీ సెక్రెటరీ రాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల 22 డిసెంబర్ (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 4వ వార్డ్ లో పట్టణ ప్రగతి నిధులు 12 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్



ను ప్రారంబించి అనంతరం 5వ వార్డ్ లో మన వార్డు మన బడి కార్యక్రమంలో భాగంగా వీక్లీ బజార్ పాఠశాల లో అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. అలాగే నేటి మెథమేటిక్స్ డే సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు క్యాదాసు నవీన్, గుగ్గిళ్ల హరీష్, కమిషనర్ డా. నరేష్, డి.ఇ. రాజేశ్వర్, నాయకులు పరశు రామ్ గౌడ్, నాగయ్య, రాచార్ల విజయ్, యం.ఏ. ఆరిఫ్, అమీర్, రాఫిక్, సోహెల్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంలో బ్లాంకెట్ లను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**జగిత్యాల డిసెంబర్ 22 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్టీ బాలుర వసతి గృహం లో ప్రభుత్వం ద్వారా మంజూరైన ఉలెన్ బ్లాంకెట్ లను విద్యార్థులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.



సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి 72 లక్షలతో బాలుర వసతి గృహం జిల్లా కేంద్రం కు నిధులు మంజూరు చేయటం జరిగింది. అలాగే పాలేపు ట్రస్ట్ ద్వారా 100 బ్లాంకెట్ లను ఇటీవల పంపిణీ చేయటం అభినందనీయం అని అన్నారు. తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తూ మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగింది. వీటితో పేద, మధ్య తరగతి ప్రజల పిల్లలకు ఎంతగానో ఉపయోగం చేకూరుతుంది అని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మి నారాయణ, నరేందర్ రావు, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సిరిసిల్ల శ్రీనివాస్, నాయకులు వొద్ది రామ్మోహన్ రావు, కూతురు శేఖర్, కౌన్సిలర్ కూతురు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కట్టు తప్పుతున్న పార్లమెంట్ సమావేశాలు?

పార్లమెంట్ సమావేశాల తీరు ఆందోళనకరంగా ఉంటోంది. ప్రజల సమస్యలను చర్చించాల్సిన చట్టసభల్లో అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఎదుటి వారి విమర్శలకు ప్రతి విమర్శలు చేయడమెలా అన్న వ్యూహంలో సాగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోంది. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఏనాడూ చర్చకు అవకాశం రావడం లేదు. విపక్షం అంటే విమర్శించడం..అధికార పక్షం అంటే సమాధానం దాటవేయడం అన్నచందంగా మన చట్టసభలు సాగుతున్న తీరు పార్లమెంట్ వ్యవస్థకు మచ్చగా మారుతు న్నాయి. పార్లమెంటును దేవాలయంగా పోల్చిన నేతలు దానిని అభాసుపాలు చేయడం తగదు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం విపక్షాల బాధ్యత. దానిపై చర్చించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఈ రెండూ నెరవేరకుండానే పార్లమెంట్ సమావేశాలు సాగుతున్న తీరు ప్రజలను ఆవేదనకు గురి చేస్తోంది. అధికారంలో ఉన్నవారే పెద్ద మనసుతో, పట్టువిడుపుల ధోరణిని ప్రదర్శించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది. కానీ ఇరు పక్షాలూ భీష్మించుకొని పార్లమెంటరీ ప్రతిష్టంభనకు కారణమైతే అందుకు ప్రజలు ఏమనుకోవాలి. ఎందుకు ఓటేసామని అనుకోవాలి. ఇలాంటి వారిని తాము చట్టసభలకు పంపామా అని అనుకోవాలి. ఇలాంటి అవకాశం ప్రజలకు ఇవ్వడం సబబా అని ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఈసారి కూడా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు పెద్దగా ఎలాంటి చర్చ లేకుండా ముగింపు దశకు చేరాయి. చైనా సరిహద్దులపై చర్చకు పట్టుబట్టడం తప్ప విపక్షాలు సాధించింది కూడా ఏమీలేదు. ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్నా సరిహద్దుల విషయంలో సైన్యం ఎల్లవేళలా అప్రమత్తంగానే ఉంటుందన్నది పార్లమెంట్ సభ్యులు తెలుసుకోవాలి. సరిహద్దుల్లో కాపలాకాస్తున్న భద్రతా బలగాలు తమ ప్రాణాలను ఒడ్డి సరిహద్దులను రక్షిస్తుంటారు. ఇకపోతే ప్రభుత్వానికి ఎలాగూ ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదు. కనీసం వపిక్షం అయినా వ్యూహాత్మకంగా వ్యవహరించలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సర్కార్‌ను నిలదీయడంలో విఫలం అయ్యారు. అధికార పక్షం కోరుకున్నట్లుగానే ఎలాంటి రగడా లేకుండా సమావే శాలను ముగించే ప్రయత్నంలో ప్రభుత్వం ఉంది. ప్రజల సమస్యలపై చర్చించాలన్న లక్ష్యం లేకుండా సమావేశాలు సాగడం దురదృష్టకరం. ఇకపోతే రాజ్యసభ సభ్యునిగా ఉన్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్య దుమారం లేపిందనే చెప్పాలి. స్వాతంత్ర్య పోరాటంలో మీ ఇంటినుంచి ఒక్క కుక్క కూడా చావలేదని వ్యాఖ్యానించి అభాసుపాలయ్యారు. అధికారపక్షాన్ని విమర్శించడానికి ఇంతగా దిగజారాల్సిన అవసరం లేదు. స్వాతంత్ర్య యుద్ధం ముగిసి 75 ఏళ్లు గడిచాయి. ఆనాటి



వారు ఇంకా ఉంటారనుకుంటే పొరపాటు. ఇలాంటి పసలేని విమర్శలతోనే ప్రధాన సమస్యలపై చర్చ లేకుండా పోతోంది. నిరంతరం సభను స్తంభింపచేయడమే తమ విజయమని విపక్షాలు భావిస్తున్నట్లుగా ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించాల్సిన అత్యున్నత వేదిక తన బాధ్యతను చేపట్టడంలో విఫలమవుతోందా అని ఆలోచించే సమయం వచ్చింది. కరోనా మళ్లీ విజృంభిస్తోంది. ప్రజలకు కేంద్రం మరోమారు హెచ్చరికలు చేసింది. చైనాలో కరోనా కేసులు పెరగగడం ప్రపంచాన్ని ఆందోళన కలిగిస్తోంది. దీనిపై చర్చకు పట్టు బట్టాల్సింది. ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీరేట్లు, జిఎస్టీ వడ్డింపు లు తదితర ఎన్నో సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారు. వీటిపై ప్రభుత్వాన్ని నిలదీసేలా సమస్యలపై చర్చకు ముందుకు రాలేకపోవడం సిగ్గుచేటు. మొత్తంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు కూడా ఎలాంటి ఫలితాలన్ని చూపకుండా పోయాయనే చెప్పుకోవాలి. చట్టసభల్లో చర్చల కన్నా వాదోప వాదాలు, గందరగోళాలే ఎక్కువ సమయం వృధా జరుగుతోంది. పార్లమెంట్ సభ్యులను ఎన్నుకున్నది ఇందుకేనా అన్న ఆవేదన ప్రజలకు కలుగుతోంది. అధికారపక్షం, ప్రతిపక్షం అన్న తేడా లేకుండా ఎవరికి వారు తమకు తోచిన విధంగా పార్లమెంట్ సమావేశాలను సాగకుండా దోహదపడ్డారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఎవరికి వారు సమస్యలపై చర్చకు ముందుకు రావడంలేదు. విపక్షాలకు సమాధానం ఇవ్వకుండా అనుకున్న బిల్లులను ప్రవేశ పెట్టి ప్రభుత్వం చేతులు దులుపు కుంటూ వస్తున్నా గమనించడం లేదు. ప్రధాని మోడీ సభకు రాకుండా, చర్చలో పాల్గొనకుండా ఉండడం అలవాటు చేసుకున్నారు. అనేకానేక కార్యక్రమాల్లో ఆయన బిజీగా ఉంటూ రానున్న ఎన్నికలపై దృష్టి సారించారు. నిజానికి పార్లమెంటులో ఉండి సమస్యలపై చర్చించి, సమాధానం ఇవ్వాల్సిన పెద్దాయన ఇంత బాధ్యతా రహితంగా ఉండడం సరైన దేనా అన్నది ప్రజలు ఆలోచించాలి. ప్రజాసమస్యలు చర్చించడానికి అత్యున్నత వేదిక అయిన పార్లమెంట్ ఇలా వృధాగా ముగియడం వల్ల నష్టపోతున్నది ప్రజలే. అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీయడానికి వీలు కల్పించే అవకాశం ఉన్నా..ఆందోళనలతో సభా సమయాన్ని వృధా చేసుకున్న విపక్షాలను కూడా క్షమించరాదు. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా విపక్షాలు చర్చలకు అవకాశం ఉన్న అంశాలను, అవకాశాలను వదులుకుంటున్నారు. పార్లమెంటులో గగళమెత్తకుండా బయట ప్లకార్డులతో ధర్నాలు చేయడం అలవాటు చేసుకున్నారు. అధికార పక్షం కూడా చర్చలకు గల అవకాశాలను తోసిపుచ్చుతోంది. సమస్యలను చర్చించడమే చట్టసభలకు, సభ్యులకు మహోన్నత లక్ష్యం కావాల్సి ఉండగా గందరగోళం సృష్టించి సభలను వాయిదా వేయించడమే తమ లక్ష్యంగా ముందుకు సాగాయి. పార్లమెంట్ శీతకాల సమావేశాలు తీరు చూసినప్పుడు ఆవేదన కలగక మానదు. సమస్యలను చర్చించ కుండా.. చట్టాలపైనా చర్చించకుండా ఎవరికి వారు తమ వ్యక్తిగత ఎజెండాతో వస్తున్నతీరు బాధ కలిగిస్తోంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## జాగ్రత్త

రంగయ్య గుడి మెట్లు మీద కూర్చొని ఉన్నాడు. అప్పుడే దేవాలయం లోకి దేవుని అలంకరణకు పువ్వులు తీసుకొని వేళ్ళు తునన్నాడు ఒక వ్యక్తి. ఆసమయంలో ఒక విరబురిన పువ్వు, రంగయ్యని చూసి నచ్చినట్టు కనిపించింది రంగయ్యకు.

అంతలో వృద్ధ కంఠంతో ఓయ్ పుష్పమ నడవలేని నన్ను చూసా! నవ్వు రాని నన్ను చూసా! లేక బ్రతక లేక బ్రతుకు తున్న నా బ్రతుకును చూసా నవ్వు తున్నాది. నాకు నాలుగు బిడ్డలు బాగ కష్టపడి పనిచేసి పోషించాను. వాళ్ళను నేను ఒక్కో రోజు ఎండకు ఎండాను వానకు తడిచాను. ఎన్ని రోజులు కాలి కడుపుతో నిద్రలేని రాత్రులు గడిపానో లెక్కలేదు. అసలు తలుసుకుంటే, ఇంకా ఎందుకు బ్రతుకున్నాన్న అనిపిస్తుంది. నా వాళ్ళకోసం ఇంత కష్టపడి ఇలా ఒంటరిగా ఉన్నాను. రెక్కలు రాగానే పక్షులు ఎగిరి పోయినట్టు వాళ్ళు ఎగిరి పోయారు. దూరంగా నేను వాళ్ళను చెరలేనంత దూరంగ వెళ్ళి పోయారు. వాళ్ళు ఎలా ఉన్నారో ఏంటో. యవ్వనంలో ఉన్నప్పుడు సంతోషంగా ఉంటరులే.

ఏ చెట్టుకు ఆ చెట్టు పండ్లనే ఇస్తుంది కదా. మనం ఏమిస్తే మనకు అదే తిరిగి వతుండటారు అది ముమ్మాటికీ సత్యం. ఓ పుష్పమ నువ్వు పరిమళాలు వెదజల్లే అంతవరకునే నువ్వు దేవుని గుడిలో ఉంటావు. రేపు నువ్వు నా వద్దకు రాక తప్పదు జాగ్రత్త. నువ్వు నేను ఈ రోజు వెరేల ఉండచ్చు. కానీ రేపటి రోజు ఇద్దరం ఒక్కటే అన్న సంగతి మరవకు, జాగ్రత్త. అక్కడే ఉన్న ఒక పిల్లవాడు ఇదంతా విని, తాత నిన్ను, మీ పిల్లలు వదిలేసి నట్టు వాళ్ల పిల్లలు వాళ్ళని వదిలేస్తారు అనే కదా అంటున్నావు, నువ్వు.

అవును బాబు, అవును అంతే కదా! నిజమే తాత జాగ్రత్తగా నడుచుకోవాలి. ఒకరినొకరు జాగ్రత్తగా చూసుకోవాలి. నేను జాగ్రత్తగా ఉంటాను. తాత నువ్వు జాగ్రత్త.

**- లక్ష్మీ శ్రీనివాస్**
**96766 01192**



## తీపి కొలను రహస్యం

అనగనగా ఒక అడవి. ఆ అడవిలో ఒక మంచినీటి కొలను ఉంది. ఆ కొలను ను అడవిలోని జంతువులన్నీ"తీపి కొలను"అని పిలిచేవి. ఎందుకంటే ఆ కొలనులోని నీరు తియ్యగా ఉండేది. అక్కడకిజంతువులు వచ్చి కొలను ఒడ్డున గల చెట్ల యందు విశ్రమించి, చక్కగా ఆ తియ్యని నీరు తాగి వెళ్ళేవి. ఆ అడవిలోనే కొలనుకు దూరంగా నివసించే జంతువులు కూడా తియ్యని నీరు తాగడానికి కొలను దగ్గరకు వచ్చేవి. చెట్టు నీడల్లో విశ్రమించి నీరు త్రాగి వెళ్ళేవి. అడవిలోని ఒక కోతి ఈ నీరు తియ్యగా ఉండడానికి కారణం ఏమిటి? అని ఆలోచించింది. ప్రతిరోజు రావడం కొలను దరిలో ఉన్నచెట్టు కింద కూర్చోవడం , అక్కడ లభించే కాయలు తినడం, నీరు త్రాగడం చేసేది. కొన్ని రోజులకు తీపి కొలను నీటి రహస్యం కోతికి అర్థమయింది. అయినా ఆ రహస్యాన్ని ఎవరికీ చెప్పలేదు. కోతిఅందరితోపాటు రావడం, కొలను దరిలో ఉన్న చెట్ల కింద విశ్రమించడం, అక్కడికి వచ్చే వివిధ జంతువులతో కబుర్లు చెప్పడం, ఆట్లాడుకోవడం కోతికి చాలా సరదాగా ఉండేది. అడవిలోని జంతువులు అక్కడకు చేరి ఆనందంగా గడిపేవి. తీపి కొలను ప్రాంతం ఎప్పుడు కూడా సందడిగా ఉండేది.

ఒకరోజు కోతి పిల్లలు తమ తల్లి కోతితో"అమ్మ! అడవిలో అన్ని జంతువులు మనకు దూరంగా ఉన్న తీపి కొలనుకు వెళ్లి తియ్యని నీరు తాగుతున్నాయి . నీవు కూడా ప్రతిరోజు వెళ్తుంటా వు. మమ్మల్ని కూడా తీసుకు వెళ్ళవచ్చు కదా!"అని అడిగా యి. అప్పుడు తల్లి కోతి"ఆ ప్రాంతం మనకు చాలా దూరం. మీరు చిన్న పిల్లలు. మీరు అంత దూరము రాలేరు. కాస్త పెద్ద అయ్యాక మీరే వెళ్ళవచ్చు"అని అంది. కానీ ఆ పిల్ల కోతులు ఒప్పుకోలేదు."మాకు ఆ తియ్యని నీరు తాగాలని ఉంది. మమ్మల్ని ఎలాగైనా తీసుకువెళ్ళు. మేము ఆ తీపి కొలను నీరు తాగాల్సిందే" అని మారం చేశాయి. అప్పుడు కోతి ఆలోచించి"మీకు తియ్యని నీరు తాగాలని ఉంది కదా! మీరు అక్కడికి వెళ్ళకుండానే మీతో తియ్యని నీరు నేను తాగిస్తాను"అని తల్లి కోతి అంది."ఎలా"అని పిల్ల కోతులు ఆశ్చర్యంతో అడిగా యి."మీరు ఇక్కడే ఉండండి, నేను ఇప్పుడే వస్తాను"అని తల్లి కోతి తమకు సమీపంలో ఉన్న ఒక ఉసిరి చెట్టు దగ్గరికి వెళ్లింది. కొన్ని ఉసిరికాయలు తెంపింది. పిల్లల దగ్గరకు వచ్చింది. ఉసిరికాయలు పిల్లలకి ఇచ్చి"ఈ ఉసిరికాయలు తినండి"అని చెప్పింది. పిల్ల కోతులు తల్లి చెప్పినట్లు ఉసిరికాయలు తిన్నాయి. పిల్ల కోతులు ఉసిరికాయలు తిన్న తర్వాత"నాతో రండి"అని తల్లికోతి దగ్గర్లో ఉన్న ఒక కొలను దగ్గరకు తీసుకువెళ్లింది. "ఇప్పుడు నీరు తాగండి"అని పిల్ల కోతులతో అంది. అప్పుడు పిల్ల కోతులు"ఈ కొలనులో ప్రతిరోజు నీళ్లు తాగుతూనే ఉన్నాం కదా! చప్పగా ఉంటాయి."అని అన్నాయి. అప్పుడు తల్లికోతి నవ్వుతూ"ఇప్పుడు తాగండి. చాలా తియ్యగా ఉంటాయి"అని అంది. పిల్ల కోతులు తల్లి చెప్పినట్లు ఆ కొలను నీరు త్రాగాయి. వాటికి చాలా ఆశ్చర్యం కలిగింది. చాలా తియ్యగా ఉన్నాయి.

తల్లి కోతితో"అవునమ్మా! ఈరోజు నీరు చాలా తియ్యగా ఉంది"అని అన్నాయి. అలాగే తల్లితో"ప్రతిరోజు ఈ కొలను నీరు తాగుతున్నాము కదా! ఎప్పుడూ చప్పగా ఉండే ఈ కొలను నీరు, ఈరోజు ఎందుకు తియ్యగా ఉన్నాయి"అని అడిగా యి.

అప్పుడు తల్లి కోతి నవ్వుతూ"ఇంతకుముందు మీరేం తిన్నారు?"అని అడిగింది. అప్పుడు పిల్ల కోతులు"ఉసిరికాయ తిన్నాము"అని అన్నాయి."దాని మహిమే, నీరు తియ్యగా ఉండడానికి కారణం, ఉసిరికాయ తిన్న తర్వాత నీరు తాగితే ఆ నీరు తియ్యగా అనిపిస్తుంది."అని తల్లి కోతి చెప్పింది.

అప్పుడు పిల్ల కోతులు తల్లితో"ఓహో! ఆ తీపి కొలను దరిలో ఉసిరి చెట్లు ఎక్కువ ఉన్నాయి అన్న మాట. అక్కడికి వెళ్లిన జంతువులు ఉసిరి చెట్టు నీడలో విశ్రమించి, ఆ ఉసిరికాయలు తిని నీరు తాగడం వలన నీరు తియ్యగా వాటికి అనిపిస్తుంది. మాకు తీపి కొలను రహస్యం అర్థమైంది"అని అన్నాయి. తల్లి కోతి"చక్కగా అర్థం చేసుకున్నారు. ఉసిరికాయ తిని నీరు తాగడం వలన కొలను నీరు తియ్యగా అనిపిస్తుంది. అయినా ఆ కొలను దగ్గరకు అన్ని జంతువులు చేరి ఆనందంగా కబుర్లు చెప్పుకోవడం మాత్రం తీపి కొలను వలనే సాధ్యమవుతున్నది. మీరు కూడా కాస్త పెద్దయ్యాక అక్కడకు వెళ్ళండి"అని తల్లి కోతి పిల్ల కోతులకు చెప్పింది. "ఇప్పుడు మీకు తీయని నీళ్లు తాగాలని అనిపిస్తే నేను చేసినట్లు చేయండి."అని చెప్పింది. పిల్ల కోతులు సరే అని ఆనందంగా గంతులు వేశాయి.

**- మొర్రి గోపి, కవిటి**
**శ్రీకాకుళం జిల్లా, 8897882202**

# చలికాలం ఆరోగ్య సమస్యలు

## అప్రమత్తంగా ఉండాలన్న వైద్యులు - కొత్త వేరియంట్ హెచ్చరికలపైనా సూచనలు




చలికాలంలో అనేక రకాల అనారోగ్య సమస్యలు వేధిస్తుంటాయి. సీజన్స్ మారినప్పుడు వ్యాధుల ప్రభావం మరింత పెరుగుతుంటాయి. చలికాలంలో చాలా మంది ఎక్కువగా జలుబు సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఎక్కువగా చల్లటి వాతావరణంలో ఉండడం వలన గొంతు సమస్యలు.. ముక్కు దిబ్బడ, జలుబు చేయడం వంటివి కలుగుతుంటాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా వ్యాప్తి అంటూ వార్తలు వస్తున్నాయి. మాస్కులు ధరించాలని, అప్రమత్తంగా ఉండాలి కేంద్రం హెచ్చరించింది, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. కొత్త వేరియంట్ రాకముందే జాగ్రత్తలు తీసుకోవాలని మెచ్చరిస్తున్నారు. అలాగే ఈ సీజన్లో అనారోగ్య సమస్యలను నియంత్రించు కోవడం ఎంత ముఖ్యమో.. శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం అంతే ముఖ్యం. ఇక జలుబును తగ్గించు కునేందుకు ప్రతిసారీ సప్లిమెంట్స్ కాకుండా.. ఇంట్లో ఉండే ఆహార పదార్థాలతోనూ ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. శీతాకాలంలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే.. అనారోగ్య సమస్యలు మాత్రమే కాకుండా.. జుట్టు, చర్మ, సమస్యలు తగ్గుతాయి. అలాగే ఈ సీజన్లో ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన కీళ్ల నొప్పులు ఇబ్బంది కలిగిస్తాయ. ఉసిరి, నెయ్యి, బజ్రా, ఖర్జూరం, బాదం, ఆవాలు, పచ్చి కూరలు మొదలైనవాటి వలన ఈ సమస్యలను తగ్గించు కోవచ్చు. చలికాలంలో జలుబును తగ్గించి వెచ్చగా ఉంచే పదార్థాలు వాల్ నట్స్, బాదంపప్పు. వాల్ నట్స్ వేడిని కలిగిస్తాయి. దీంతో శరీరం వెచ్చగా ఉండడం మాత్రమే కాదు. నాడీ వ్యవస్థ మెరుగ్గా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. పిల్లలకు వెచ్చిన బట్టలువేసినట్లుగానే వయసుపైబడ్డ వారు సైతం వెచ్చిన బట్టలు వేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పాములపర్తి

## డిసెంబర్ 23...పీ.వి. వర్ధంతి

భారత ప్రధాన మంత్రి పదవిని అధిష్టించిన తొలి దక్షిణాత్యుడు. ఒకేఒక తెలుగువాడు పాములపర్తి వెంకట నరసింహారావు 1921 జూన్ 28న జన్మించి, డిసెంబర్ 23న మరణించారు. పివిగా లబ్దప్రతిష్ఠులైన ఆయన బహు భాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర పారంగతుడు. అపరచాణుక్యు నిగా పేరొందారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవ స్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని భారత ఆర్థిక సంస్కరణల పితామహునిగా పేరొందిన మేధావి. నిజాం వ్యతిరేక పోరాట యుద్ధతంత్ర నిపు ణునిగా, చివరకు 1947 ఆగస్టు 15న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్నారు. అనేక అభిరుచులు కలిగిన నరసింహారావుకు సంగీతం, సినిమా, నాటకాలంటే ఇష్టం. భారతీయ ఫిలాసఫీ, సంస్కృతి, రచనా వ్యాసాంగం, రాజకీయ వ్యాఖ్యానం, భాషలు నేర్చుకోవడం, తెలుగు, హిందీలో కవితలు రాయడం, సాహిత్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. వివిధ పత్రికల్లో కలం పేరుతో అనేక వ్యాసాలు రాశారు. అమెరికా, పశ్చిమ జర్మనీలోని యూనివర్శిటీల్లో రాజకీయ అంశాలపై, అనుబంధ అంశాలపైన ప్రసంగాలు చేశారు.



విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో అంతర్జాతీయ దౌత్యానికి సంబంధించి ఆయన తన మేధావితనాన్ని, ప్రజ్ఞా పాటవాలను, రాజకీయ అనుభవాన్ని సమయోచితంగా ప్రదర్శిస్తూ వచ్చారు. 1980 జనవరిలో న్యూఢిల్లీలో జరిగిన యునిడో 3వ సదస్సుకు నరసింహారావు అధ్యక్షత వహించారు. 1980 మార్చిలో న్యూయార్కులో జరిగిన 77 దేశాల సమావేశానికి కూడా అధ్యక్ష బాధ్యతలు వహించారు. 1981 ఫిబ్రవరి అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన నిర్వహించిన పాత్ర విస్తృత ప్రశంసలు అందుకొంది. అంతర్జాతీయ ఆర్థికాంశాలపై వ్యక్తిగత శ్రద్ధ కలిగిన నరసింహారావు 1981 మేలో కారకస్‌లో జరిగిన 77 దేశాలు ఈసిడిసి సదస్సులో భారత ప్రతినిధి వర్గానికి వ్యక్తగతంగా నాయకత్వం వహించారు.

భారతదేశానికి, భారత విదేశాంగ విధానానికి 1982, 1983 సంవత్సరాలు ఎంతో ముఖ్యమైనవి. గల్ఫ్ యుద్ధం నేపథ్యంలో అలీనోద్యమం 7వ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వవలసిందిగా భారత్‌ను కోరడమైంది. దీనివల్ల అలీనోద్యమ అధ్యక్ష స్థానాన్ని భారత్ అలంకరించింది. ఇందిరాగాంధీ అలీనోద్యమం ఛైర్ పర్సన్ అయ్యారు. న్యూఢిల్లీ శిఖరాగ్ర సదస్సుతోపాటు 1982లో అమెరికాలో జరిగిన అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశాలకు పి.వి.నరసింహారావు అధ్యక్షత వహించారు.

1957లో శాసనసభ్యునిగా రాజకీయ జీవితం ప్రారంభించిన పివి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో క్రమానుగతంగా ఉన్నత పదవులను కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞుడాయన కాంగ్రెస్ హయాంలో పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని తన చాక చక్యంతో, చాణక్యనీతితో పూర్తికాలం నడిపించారు. 1957లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగుసార్లు గెలిచారు. 1962లో మొదటి సారి రాష్ట్ర మంత్రియై, 62నుండి 64వరకు న్యాయ, సమాచార మంత్రిగా, 64నుండి వరకు దేవాదాయ, న్యాయ, 67లో వైద్య, ఆరోగ్య, 68నుండి 71వరకు న్యాయ సమాచార శాఖలను నిర్వహించారు. (71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు) ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. పీఠం అధిష్ఠించగానే అసమ్మతి. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ - హైదరాబాద్ ల మధ్య తిరిగేందుకే ఆయనకు సమయం సరిపోయింది. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చిందీ ఆయనే. తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హన్మకొండనుండి లోకసభకు ఎన్నికైనారు ఎనిమిది, తొమ్మిదివ లోకసభలకు రాంటెక్ నుండి ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలో టిడిపి పోటీ లేకుండా 5లక్షల పైచిలుకు మెజార్టీతో గిన్నిస్ రికార్డు సృష్టించి, ఎన్నికై 10వ లోకసభలో అడుగిడి, 1980-81 కాలంలో కేంద్ర హోం విదేశీ వ్యవహారాలు, మానవవనరుల అభివృద్ధి శాఖలు చేపట్టారు. రాజీవ్ హత్య కారణంగా, 1991లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే దేశ 10వ ప్రధాని పదవిని చేపట్టారు. ప్రధానిగా ఆయన హయాంలో ఎన్నో మలుపులు...అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్క రణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక శాస్త్రవేత్తగా ఉన్న మన్మోహన్ సింగ్ ను పిలిచి దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది. 1982లో నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ లో తీవ్రవాదాన్ని అణచి వేసిందీ ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖు లను అపహరించినపుడు, వారి డిమాండ్లను లెక్కపెట్టక బందీలను విడిపించిన ఘనతా ఆయనదే. ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్తాన్ ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయట పెట్టి ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలను కలిగి ఉండడం పివి ప్రభుత్వ సాధించిన విజయమే. బహుభాషా పండితులు 17 భాషలలో అలవోకగా, మాట్లాడ గలిగిన మేధావి. 1940లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాసారు. 1948 నుండి 51వరకు కాక తీయ పత్రిక సంపాదకునిగా పని చేశారు. విశ్వనాథ సత్యనారాయణ వేయి పడ గలను సహస్రఫణ్ పేరుతో హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. 1963లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో క్యూబా అధ్యక్షులు ఫిడెలను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయితీ పరుడు చివరి దశలో కోర్టులకు తిరగడానికి ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి.

ఆయన ప్రధానమంత్రి అయ్యాక మొదటిసారి హైదరాబాద్ వచ్చినప్పుడు కాబోలు, "ఢిల్లీకి రాజైనా తల్లికి బిడ్డే"నని చెప్పుకున్నారు.

2004 డిసెంబర్ 28న తుది శ్వాస వదిలారు. తెలంగాణలో పివి జయంతిని కేసిఆర్ ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించడం, ఏడాది శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం.




**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

# ధర్మపురితో పివి అనుబంధం...

## డిసెంబర్ 23... పి వి వర్ధంతి సందర్భంగా..

పాములపర్తి వెంకట నరసింహ రావుకు ధర్మపురి క్షేత్రంతో అవినాభావ సంబంధం ఉంది. బ్రాహ్మణ అగ్రహారమైన ధర్మపురి వాసులతో బంధుత్వం లేకున్నా, ఇక్కడి శ్రీ నృసింహ గురు పీఠం తో, అలాగే సమకాలీన రాజకీయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న, నాయకులతో గల సన్నిహిత సంబంధాల దృష్ట్యా, తరుచుగా వి.వి. క్షేత్రానికి వస్తూ పోతూ ఉండేవారు. అష్టాదశ పురాణములను ఔపోసనం పట్టి, నిత్య పురాణ ప్రవచనాలతో భక్తులను ఆధ్యాత్మిక లోకాలలో విహరింప చేసిన, అపర శుక యోగేంద్రునిగా పేరుగాంచిన గుండి రాజర్షి వద్దకు వచ్చి, శ్రద్ధగా విని, సందేహ నివృత్తి చేసుకున్న నేపథ్యం, అపర ధన్వంతరి, నాటక సంస్థ స్థాపకులు, దర్శకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి కాసర్ల వేంకట రాజయ్య, కొరిడే కిష్టయ్య, వొజ్జల కోటయ్య, పాత కాంతయ్య, పెండ్యాల లక్ష్మీ నరహరి, పానుగంటి బాపు,



తదితరులతో, కొరిడే కిష్టయ్య ఇంటి అరుగుపై రోజుల కొద్దీ రాజకీయ చర్చలు చేసిన విషయాలు క్షేత్ర పాతతరం వారికి నిత్య జ్ఞాపకాలుగా ఉన్నాయి. రొట్టె చంద్రశేఖర్ శాస్త్రి, పెండ్యాల బాల కిష్టయ్య, జువ్వాడి రత్నాకర్ రావు, దాదగారి కిషన్ రావు, పాత పాపారావు, ఒజ్జల రాం చంద్రం, గోపాలం, గుండి రఘురాం శర్మ, మధ్వా చారి శ్యామ్ సుందర్ శాస్త్రి, మాణిక్య నరహరి శర్మ తదితరుల తో సన్నిహిత సంబందాలు కలిగి ఉండేవారు. 1967లో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా, లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న పి.వి. తర్వాత సీఎం బ్రహ్మానంద రెడ్డి, ఆర్థిక మంత్రి మర్రి చెన్నారెడ్డిలతో చర్చించి, స్థానికులు స్వాతంత్ర్య సమర యోధులు సమరయోధుడు కే.వీ. కేశవులకు ఏక సభ్య దేవస్థాన పునరుద్ధరణ కమిటీ బాధ్యులుగా నియమింప చేసి, దేవాలయాల అభివృద్ధికి, శ్రీ వెంకటేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు పి.వి. చేయూత అందించారు. ధర్మపురి క్షేత్రంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సహకారంతో నిర్వహించ బడిన శ్రీ రాజ రాజేశ్వర వెంకటేశ్వర సంస్కృత పాఠశాల కోసం శాశ్వత భవనం నిర్మించాలని, నాటి దేవస్థాన పాలక వర్గ కమిటీకి సూచించి, 1970 అక్టోబర్ 2న రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా, శంకు స్థాపన చేశారు. తర్వాత సదరు పాఠశాల భవనం 1976 ఆగస్టు 11న నాటి రాష్ట్ర వ్యవసాయ, రవాణా శాఖల మంత్రి జువ్వాడి చొక్కారావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి రాజా సాగి సూర్య నారాయణ రాజు చేతుల మీదుగా ప్రారంభం చేసుకోవడం జరిగింది.

1971 శాసనసభ సార్వత్రిక ఎన్నికల సమయంలో సీఎం హెరీదాలో నాటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి. రాములుకు మద్దతుగా ధర్మపురి లో ప్రచార సభలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా గోదావరి నుండి త్రాగు నీటి సరఫరా పథకం మంజూరీ ఇచ్చి, దివంగత ఎమ్మెల్యే వెలిచాల జగపతి రావును నీటి సరఫరా పథకం పనులు చేయాలని కోరడం జరిగింది. తమ సన్నిహితులు రొట్టె విశ్వనాథ శాస్త్రి కోరికపై స్థానిక లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర డిగ్రీ ప్రాచ్య కళాశాల శాశ్వత భవన నిర్మాణం చేపట్టాలని నాటి కరీంనగర్ కలెక్టర్ కే. ఎస్. శర్మను ఆదేశించారు. సదరు కళాశాల భవనాన్ని లాభాపేక్ష లేని స్థానిక కాంట్రాక్టర్ సంగి కిష్టయ్య నిర్మాణం గావించారు. నాటి ఎమ్మెల్యే జువ్వాడి రత్నాకర్ రావు అభ్యర్థనపై పలు నిధులు మంజూరు చేశారు. 1945 నుండి పి.వి.కి ధర్మపురి నేతలతో సన్నిహిత సంబంధాలు ఉండేవని, ఆయన సమకాలిక నేత, పలువురు కాంగ్రెస్ అగ్ర నాయకు లతో సాన్నిహిత్యం కలిగి ఉన్న దాదా గారి కిషన్ రావు చెప్పేవారు. క్షేత్రంలో గోదావరి రక్షిత మంచినీటి సరఫరా పథకం, తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మశాల, సంస్కృత పాఠశాల భవనం, ఓరియంటల్ డిగ్రీ కళాశాల భవనం పి.వి. చొరవ వల్లనే సాధ్య మైనాయని పి.వి. సన్నిహితులు, ప్రభుత్వ సన్మానితులు, నరసింహ పీఠ నిర్వాహక బాధ్యులు బ్రహ్మశ్రీ రొట్టె విశ్వనాథ శాస్త్రి చెపుతుండేవారు.

సాంప్రదాయ పద్య నాటకంలో తన ప్రదర్శన తిలకించి "నట కిరీటి" బిరుదుతో గౌరవించి, సన్మానించిన సంఘటనను, తమ ఇంటిలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యాలయంలో నెల రోజులు బిజీగా పార్టీ పటిష్టతకు అంకిత భావంతో పనిచేసిన, తనతో పాటే నిద్రించిన నేపథ్యాన్ని విశ్వనాథ శాస్త్రి తరుచూ గుర్తు చేసుకునే వారు.

# మైనార్టీలు స్కాలర్‌షిప్‌ల నిలిపివేత తగదు

### రాజ్యసభలో సురేశ్ రెడ్డి ప్రస్తావన

**న్యూఢిల్లీ,డిసెంబర్22(ప్రజామంటలు):** మైనార్టీలు, ఓబీసీలకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు నిలిపివేత అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తావించారు. విద్యతోనే సమానత్వం సాధించవచ్చు అని,



ప్రైమరీ-ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌పై ఢిల్లీ డిక్లరేషన్ గుర్తు తెచ్చుకోవాలన్నారు. సమాజంలో ఉన్న బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు ఎన్నో ప్రయత్నాలు జరిగాయన్నారు. మైనార్టీలకు, ఓబీసీలకు స్కాలర్‌షిప్‌లను నిలిపివేయడం శోచనీయమన్నారు. మైనార్టీలు ఆర్థికంగా బలహీనంగా ఉన్నారన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం గవర్నమెంట్‌కు భారం కాదన్నారు. ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రద్దు చేసినట్లు సురేశ్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. సబ్ కాసాత్.. సబ్ కా వికాశ్ గురించి చెప్పే ప్రభుత్వం.. మైనార్టీలను వదిలివేస్తోందని సురేశ్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర సర్కార్ మైనార్టీ స్కాలర్‌షిప్‌ల నిర్ణయాన్ని పునర్ పరిశీలించాలని, మైనార్టీలు కూడా సమాజంలో భాగమన్నారు. స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం వల్ల విద్యా వ్యవస్థను బలోపేతం చేయవచ్చు అని తెలిపారు. కానీ స్కాలర్‌షిప్ వ్యవస్థను రద్దు చేస్తే .. మైనార్టీలకు నష్టం జరుగుతుందన్నారు.

# కరోనా కొత్త వేరియంట్‌తో తమిళనాడు అప్రమత్తం

### అధికారులతో సమీక్షించిన సిఎం స్టాలిన్

**చెన్నై,డిసెంబర్22(ప్రజామంటలు):** చైనాలో కరోనా మహమ్మారి విజృంభిస్తుండటం, ఒమిక్రాన్ బీఎఫ్-7 వేరియంట్ కరోనా వైరసే అందుకు కారణమని



వైద్య పరీక్షల్లో తేలడంతో కేంద్రం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ వేరియంట్ బుధవారం గుజరాత్‌లో ఇద్దరిలో, ఒడిశాలో ఒకరిలో కనిపించడంతో కేంద్ర సర్కారు అప్రమత్తమై, రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆ రాష్ట్ర ఆరోగ్యమంత్రి ఎంఏ సుబ్రమణియన్, ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఇతర అధికారులతో భేటీ అయ్యారు. తమిళనాడు రాజధాని చెన్నైలోని సెక్రటేరియట్‌లో ఈ సమావేశం జరిగింది. కరోనా నియమ నిబంధనలు, మహమ్మారి కట్టడికి రాష్ట్రంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అందరూ మాస్కులు ధరించడం, శానిటైజర్ వినియోగించడం, సామాజిక దూరం పాటించడం లాంటి ప్రధాన కొవిడ్ నియమాలను తప్పనిసరి చేయాలని ఆ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**తిరుమల,డిసెంబర్22(ప్రజామంటలు):** తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కొండపైకి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు. 20 కంపార్టుమెంట్లలో స్వామివారిని దర్శించుకునేందుకు వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 30 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని



68,469 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా 27,025 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.14 కోట్లు వచ్చిందని వెల్లడించారు. ఉత్తరాధి మఠానికి చెందిన సద్గురు సత్యాత్మ తీర్థ స్వామిజీ నిన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. తిరుమల, తిరుపతి దేవస్థానం ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్‌కు టీటీడీ బోర్డు అదనపు బాధ్యతలు అప్పగించింది. తిరుపతి జేఈవో వీరబ్రహ్మంకు అదనపు ఈవోగా బాధ్యతలు అప్పగించింది. ఈవోగా పనిచేస్తున్న ధర్మారెడ్డి కుమారుడు రెండు రోజుల క్రితం గుండెపోటుతో మరణించడంతో ఆయన జనవరి 2వ తేదీ వరకు సెలవుల్లో ఉన్నారు. 3వ తేదీన ధర్మారెడ్డి విధుల్లో చేరనున్నారు.

# వరి బదులు ప్రత్యమ్నాయ పంటలు

**సూర్యాపేట,డిసెంబర్22(ప్రజామంటలు):** రైతులు యాసంగిలో వరిధాన్యం మినహాయించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని అధికారులు సూచిస్తున్నారు. లాభసాటి పంటలకు ప్రభుత్వం కూడా ప్రోత్సాహం ఉంటుందన్నారు. వాణిజ్య, ఆరుతడి, కూరగాయల, నూనె గింజలు, పప్పుదినుసులు తదితర ప్రత్యా మ్నాయ పంటలసాగుపై దృష్టి సారించాలన్నారు. అందుకు వ్యవసాయ శాఖ తగిన సూచనలు చేస్తుందని అన్నారు. దీనికి అవసరమైన విత్తనాలు, ఎరువులు కూడా సరఫరా చేస్తామని అన్నారు. దళితబంధు పథకంలో భాగంగా నియోజక వర్గాల్లో వందమంది చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుందని, అర్హులైన లబ్దిదారుడికి రూ.10లక్షలు వారి ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితాతయారీలో సంబంధిత అధి కారులు శ్రద్ధ వహించాలని అన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతిఒక్కరు వారివివరాలు నమోదు చేసుకోని ఓటరుహక్కు పొందేలా అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా రైతు మహాధర్నా

బిజెపి విధానాలపై బీఆర్ఎస్ పోరుబాట

కార్పోరేట్లకు దోచిపెడుతున్న మోడీ సర్కార్

రైతులను పట్టించుకోకపోవడం దారుణం

ధర్నాను విజయవంతం చేయాలని కవిత పిలుపు



**నిజామాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా రైతు మహాధర్నాకు బిఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేపడుతున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ ధర్నాలో రైతన్నలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని ఆమె ఘాటుగా విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం పోరాటాలతోనే తలొగ్గుతదని..అందుకే నేటి ధర్నాతో మన సత్తా ఏంటో చూపిద్దామన్నారు. కార్పోరెట్లు దోచుకుని దేశం దాటిపోతున్నారని ఆరోపించారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే వాళ్లందరినీ వెనక్కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పాలు, పెరుగుపై పన్ను విధించడమేనా? బీజేపీ పాలన అని ప్రశ్నించారు. నరేగాను వ్యవసాయానికి అనుబంధం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుబంధం చేయాలన్నారు. కేంద్రం కార్పోరెట్లకు వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. కానీ రైతులను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రకటించినప్పటి నుంచే దేశవ్యాప్తంగా ఒక చర్చ మొదలైందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులు, ఆశీర్వాదంతోనే బీఆర్ఎస్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు తెస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఏ కార్యక్రమం చేపట్టినా పేదల మేలు కోసమేనని చెప్పారు. నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఎమ్మెల్యేలు గణెశిశ్ గుప్తా, జీవన్‌రెడ్డితో కలిసి లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్సీ కవిత పంపిణీ చేశారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.లక్షా 116 సాయం అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి కార్యక్రమాలు అమలవుతున్నాయా అని ప్రశ్నించారు. గతంలో కరెంటు కోసం ఎన్నో బాధలు పడ్డామని, ఇవాళ తెలంగాణలో కరెంటు పోతే ఒక వార్త అని చెప్పారు. నిజామాబాద్‌ను అద్భుతనగరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. నగరంలో పాత భవనాల కూల్చివేసి ప్రజా ప్రయోజన కట్టడాలు నిర్మిస్తామన్నారు. పాత బస్టాండ్‌ను తొలగించి రైల్వేస్టేషన్ దగ్గర నూతనంగా బస్ స్టాండ్ నిర్మిస్తామన్నారు. పాత కలెక్టరేట్ స్థానంలో కళాభారతిని, మైనార్టీల కోసం హజ్‌హౌస్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగరం నలుమూలలా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బీజేపీ నాయకులు ప్రజలను అనవసరంగా ఆగమాగం చేయొద్దని హితవు పలికారు.

# కాంగ్రెస్ వార్ రూమ్‌సిబ్బందికి ఊరట

### విచారణపై స్టే విధించిన హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు):** కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు వార్ రూప్ సిబ్బందికి తెలంగాణ హైకోర్టులో ఊరట




లభించింది. తదుపరి విచారణపై స్టే విధిస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నోటీసులపై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతోపాటు తదుపరి విచారణను నేటికి వాయిదా వేసింది. కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూమ్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహించి ముగ్గురు సిబ్బందిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. హైదరాబాద్ నగర పోలీసు సైబర్ క్రైమ్ విభాగం తనిఖీల అనంతరం కాంగ్రెస్ సోషల్ మీడియా వార్‌రూమ్ సిబ్బంది మోండా శ్రీ ప్రతాప్, శశాంక్ కాకినేని, ఇషాంత్ శర్మలకు జారీ చేసిన సీఆర్‌పీసీ 41ఏ నోటీసులు జారీ చేసింది. కాగా.. పోలీసులు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ముగ్గురు వార్ రూప్ సిబ్బందికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణపై స్టే విధిస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నోటీసులపై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతోపాటు తదుపరి విచారణను నేటికి వాయిదా వేసింది. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాదించగా.. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్‌రెడ్డి వాదనలు వినిపించారు. కాగా, సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తదితరులను కించపరిచే విధంగా పోస్టులు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు.. పోలీసులు కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు నిర్వహిస్తున్న కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంలో మోండా శ్రీ ప్రతాప్, శశాంక్ కాకినేని, ఇషాంత్ శర్మలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా సునీల్ కనుగోలును ఈ కేసులో ప్రధాన నిందితుడిగా చేర్చినట్టుగా పోలీసులు వెల్లడించారు. ముగ్గురికి సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసులు జారీచేశారు. అయితే అప్పటినుంచి సునీల్ కనుగోలు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, తదుపరి చర్యలను నిలిపి వేయాలని కాంగ్రెస్ వార్ రూమ్ సిబ్బంది తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు విచారణపై స్టే విధించింది. కాగా.. దీనిపై నేడు మళ్లీ విచారణ జరగనుంది. ఈ ఘటనలో పోలీసుల తీరుపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తోంది.

# ఆంధ్రా పార్టీలతో జాగ్రత్త..!

### తెలంగాణను దోచుకునేందుకే వస్తున్నారు : మీడియా సమావేశంలో మంత్రి గంగుల

**కరీంనగర్,డిసెంబర్22(ప్రజామంటలు):** తెలంగాణ వనరులను దోచుకునేందుకు మళ్లీ వస్తున్న పార్టీలు, నాయకులతో ప్రజలు



అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. తెలంగాణను వ్యతిరేకించిన పార్టీలే నేడు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఇక్కడి సంపదను, వనరులను దోచుకెళ్లడానికి వస్తున్నారని దుయ్యబట్టారు. కరీంనగర్‌లో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ .. వైఎస్సార్ పార్టీ షర్మిల, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ప్రజాశాంతి పాల్ లాంటి వ్యక్తులు తెలంగాణ గడ్డపై రకరకాల రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తాజాగా చంద్రబాబు ఖమ్మంలో సభ నిర్వహించడంతో పాటుగా తెలంగాణలో పార్టీని బలోపేతం చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను బలవంతంగా కలిపేందుకు కేంద్రాన్ని బ్లాక్‌మెయిల్‌చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. ఆంధ్ర నుంచి వేర్వేరూ వేశాల్లో వస్తున్న నాయకులు ఒకే గొడుగుకు చెందిన వారని విమర్శించారు. వీరి పట్ల తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దూర దృష్టితో తెచ్చిన అనేక సంస్కరణల వల్ల హైదరాబాద్ బ్రాండ్‌ఇమేజ్ పెరిగిందని అన్నారు. దేశంలో అత్యధిక జీఎస్టీని తెలంగాణ చెల్లిస్తుందని ఆయన గుర్తు చేశారు.

# వలసవాదులు అనడం బాధ కలిగించింది

### మరోమారు ఆవేదన చెందిన సీతక్క



**హైదరాబాద్,డిసెంబర్22(ప్రజామంటలు):** వలసవాదులు అనే పదం వాడటం చాలా బాధ కలిగించిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పదం ఎందుకు వాడారో వాళ్లకే తెలియాలని అన్నారు. సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ మాట్లాడాక కాంగ్రెస్‌లో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తనకు చాలా స్పేస్ ఇచ్చిందని సీతక్క తెలిపారు.

తెలంగాణ కాంగ్రెస్‌లో పంచాయితీ ముదిరి పాకాన పడింది. టీపీసీసీ నూతన కమిటీల్లో టీడీపీ నుంచి వచ్చినవారికే ప్రాధాన్యం ఇచ్చారన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితర సీనియర్ నేతల ఆరోపణలపై రేవంత్‌రెడ్డి వర్గం తీవ్రంగా స్పందించింది. సీతక్క సహా టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన 12 మంది నేతలు పీసీసీ కమిటీల్లో తమ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత కలహాలను చక్కదిద్దేందుకు ఏఐసీసీ పరిశీలకుడిగా నియమితుడైన సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్ తన కార్యాచరణ మొదలుపెట్టారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఆయన గురు, శుక్రవారంలో అసంతృప్తి నేతలతో సమావేశమయ్యారు. అసంతృప్త నేతలతోపాటు రేవంత్ వర్గం నేతలతో కూడా దిగ్విజయ్ మాట్లాడ నున్నారు. గాంధీభవన్‌కు వచ్చిన సీతక్క తన మనసులో మాటను బయట పెట్టారు.



# నగరంలో నాలాల ఆక్రమణల తొలగింపు

### ఫిబ్రవరి నాటికి బేగంపేట నాలా పనులు: తలసాని

**హైదరాబాద్,డిసెంబర్22 (ప్రజామంటలు):** ఫిబ్రవరి నాటికి బేగంపేట నాలా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. నాలా అభివృద్ధి పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్, అధికారులతో పరిశీలించారు. ఎన్నో సంవత్సరాల సమస్యకు శాశ్వత పరిష్కారం తెలంగాణ ప్రభుత్వం చూపుతుందని అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతోనే ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం కింద నాలాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఎన్‌డీపీ కింద నగరంలో అనేక నాలాల అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. నాలాలపై ఉన్న ఆక్రమలను పూర్తి స్థాయిలో తొలగిస్తామని స్పష్టం చేశారు. నాలాల అభివృద్ధితో పరిసర ప్రాంతాల ప్రజల ఇబ్బందులు పరిష్కారమవుతాయన్నారు.

# అన్ని మతాలను గౌరవిస్తున్న ప్రభుత్వం

### వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,డిసెంబర్22(ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవించి, అందరిని ఆదరిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన క్రిస్మస్ విందుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్లకు గిఫ్ట్ ప్యాక్‌లు, దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రతి క్రిస్టియన్ క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. క్రిస్టియన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రైస్తవులందరికీ మంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ.. క్రిస్టియన్ కమిటీ భవనం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసి, మునిసిపాలిటీ నుండి ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆమె తెలిపారు. గత సంవత్సరం కరోనా ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని మతాలకు చెందిన నిరుపేదలకు బతుకమ్మ చీరల పంపిణీ, ముస్లింలకు, క్రిస్టియన్లకు గిఫ్ట్ ప్యాక్‌లు, దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం క్రిస్టియన్‌లకు వసతి గృహాలను ఏర్పాటు చేసిందన్నారు. జీసస్ ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని, ప్రేమ, కరుణ కలిగి ఉండాలని చెప్పటం జరిగిందని ఆమె తెలిపారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, చిన్నారులకు, భావితరాలకు మంచిని పెంచే విధంగా వారిని తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, విందులో పాల్గొన్నారు.

# ఏడు మండలాలను ఎపిలో కలిపింది ఎవరు?

### చంద్రబాబుపై మండిపడ్డ మంత్రి పువ్వాడ

**ఖమ్మం,డిసెంబర్22(ప్రజామంటలు):** టిడిపి హయాంలోనే ఖమ్మం అభివృద్ది జరిగిందని చంద్రబాబు నాయుడు ఖమ్మం పర్యటనలో చెప్పారని, తెలంగాణలో ఏడు మండలాలు తీసుకుని, సీలేరు ప్రాజెక్టును గుంజుకున్నది చంద్రబాబేనని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఖమ్మంకు చంద్రబాబు హయాంలో ఒక్క ప్రాజెక్టు తీసుకు వచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని అన్నారు. తన కష్టంతోనే మెడికల్ కాలేజీ పెట్టుకున్నానని, దానికీ చంద్రబాబుకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ఆయన సభకు నందిగామ, జగ్గయ్యపేట నుంచి జనాలను




తీసుకువచ్చా రన్నారు. మేము ఖమ్మంలో సుఖంగా ఉన్నాం. ఇబ్బంది పెట్టకండి.. దండ యాత్రలా మా మీదకు రాకండి.. ఏపీలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అంతా చూస్తున్నారు.. అక్కడి ప్రజలు పారిపోయి తెలంగాణకు వస్తున్నారు..‘ అంటూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే చంద్రబాబు సీఎంగా దిగిపోయేనాటికి హైటెక్ సిటీ దగ్గర మంచినీళ్లకూ దిక్కులేదని మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. ఒక బిల్డింగ్ కట్టి మొత్తం తానే అభివృద్ధి చేశానంటే ఎలా? అని ఆమె ప్రశ్నించారు. అభివృద్ధి గురించి ఎవరికివాళ్లు గొప్పలు చెప్పుకోవడం కాదని, తెలంగాణను అభివృద్ధి చేస్తుంది ఎవరో ప్రజలు గమనించాలన్నారు.

# కరీంనగర్‌లో ఎబివిపి మహాధర్నా

### ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్

**కరీంనగర్,డిసెంబర్22(ప్రజామంటలు):** తెలంగాణ వ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ నేతలు మహాధర్నా నిర్వహించారు. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ వద్ద మహాధర్నాలో ఉస్మానియా ఏబీవీపీ నేత శ్రీహరి పాల్గొన్నారు. విద్యా రంగ పరిరక్షణ కోసం విద్యార్థి ఉద్యమం చేపట్టామని ఏబీవీపీ నేతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా



విద్యారంగాన్ని కనీసం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రగల్బాలు పలికిన సీఎం.. నేడు రాష్ట్రంలో విద్యారంగాన్ని గాలికి వదిలేశారని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. పాఠశాల నుండి యూని వర్సిటీ స్థాయి వరకు కనీస మాలిక వసతులు కల్పించలేననటువంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందని అన్నారు. వెంటనే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ. 2,200 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ముత్తారం సర్పంచ్ శాంతి కుమార్‌ను అభినందించిన సీఈవో వెంకటేశ్వరరావు

### పల్లెలకు "పకృతి" శోభ - పల్లె ప్రకృతి వనాలు

### గ్రామాల్లో అహ్లాదకరమైన వాతావరణం

**భీమదేవరపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాల ద్వారా పచ్చదనం పెంపొందించేందుకు నిధులు కేటాయిస్తూ స్థానిక ప్రజా ప్రతినిధులకు పల్లె ప్రకృతి వనాల నిర్వహణ బాధ్యత అప్పగించింది.



ఒకప్పుడు పట్టణాలలో మాత్రమే పార్కులు కనిపించేవి గ్రామీణ ప్రజలు పార్కులు చూడాలంటే పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలు పచ్చదనాన్ని తలపిస్తున్నాయి. మండలంలోని ముత్తారం గ్రామంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనం అహ్లాదకరంగా ఉండడంతో పాటు, ఆదర్శప్రాయంగా ఉందని సీఈవో వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ శాంతి కుమార్ ను అభినందించారు. పల్లె ప్రకృతి వనానికి ఓవైపు గుట్ట, మరోవైపు తెలంగాణ క్రీడా ప్రాంగణం ఉన్నాయి. దీంతో ఎటు చూసినా ఆహ్లాదకర వాతావరణం కనబడుతుందన్నారు. ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ తో పాటు గ్రామంలోని స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్స్, డ్రైనేజ్, సిసి రోడ్స్ పరిశీలించారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న నూతన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత కార్యాలయ రికార్డ్స్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఏఈఈ పిఆర్ సంతోష్, ఆర్ డబ్ల్యూఎస్ రాజమల్లారెడ్డి, ఎంపీఓ నాగరాజు, ఏపీవో కుమారస్వామి, ఈసీ టిఏలు, ముత్తారం పంచాయతీ సెక్రెటరీ సంపత్ పాల్గొన్నారు.

## విజ్ డమ్, విద్యా భారతి విద్యా సంస్థలలో గణిత దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల డిసెంబర్ 22 (ప్రజామంటలు):** ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్




డమ్, విద్యా భారతి విద్యా సంస్థలలో గణిత దినోత్సవ వేడుకలు గురువారం రోజున ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు 100 పై చిలుకు గణిత అంశాలపై ప్రదర్శన లో ఉంచారు. విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలను ఆహుతులు ఆసాంతం పరిశీలించి విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నించి విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, వార్డ్ సభ్యులు దీకొండ చంద్రశేఖర్ విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగిశెట్టి ప్రమోద్ కుమార్‌కు డాక్టరేట్ ప్రధానం


**జనగామ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లాకు చెందిన ప్రముఖ వైశ్యులు, లయన్స్ రీజియన్ చైర్మన్, అవోప జిల్లా అధ్యక్షుడు, సంఘ సేవకుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆసియ వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ" నుండి గౌరవ



డాక్టరేట్ స్వీకరించారు. ప్రమోద్ కుమార్ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో క నిర్వహించిన పలు కార్యక్రమాలకు గాను ఈ గౌరవం దక్కింది. ప్రధానంగా నేత్రాల సేకరణలో చేసిన విశిష్ట సేవలను గుర్తించిన "ఆసియ వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ" హైదరాబాద్ లో కల సిటీ కల్చర్ వేదుక హాల్ లో శ్రీశ్రీశ్రీ కవి సార్వాభౌమ శ్రీనాథ్ మహర్షి 13వ తరముకు చెందిన కావూరి శ్రీనివాస్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ప్రమోద్ కుమార్ ను వివిధ స్వచంద సంస్థల పలువురు అభినందనలు తెలిపారు. వారిలో లయన్ కృష్ణజీవన్ బజాజ్, పజ్జూరి గోపయ్య, కాసం అంజయ్య, ఉప్పలయ్య, చిదురాల బాబు, బెజుగం బిక్షపతి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.... డాక్టరేట్ బాధ్యత మరింత పెంచిందని, వివిధ కార్యక్రమాల నిర్వహణ ద్వారా మరింత సమాజానికి సేవ చేసే అవకాశాని కల్గించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ పేరున పేదల భూమిని లాక్కోవడానికి ప్రయత్నాలు

**తరిగొప్పుల డిసెంబర్ 22 (ప్రజామంటలు):** తరిగొప్పుల గొర్ల మేపుచున్నటువంటి భూమిని వున్న భూమి సర్వే నెంబర్ 224 లోని 70-05 ఎకరాల భూమి ని ఫుడ్ ప్రాసెసింగ్ పేరున పేదల భూమిని లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్న నాయకులకు తగిన గుణపాఠం చెప్తామని జనగామ నియోజకవర్గ బిజెపి కన్వీనర్



బల్ల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు బెజాడి బీరప్ప మండల కేంద్రంలో అన్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.... ఈ రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండినటువంటి గొల్ల కురుమలకు ఆర్థికంగా ఎదగడం కొరకు గొర్ల యూనిట్ ను ప్రారంభించడం బాగానే ఉంది కానీ 50 శాతం మాత్రమే అందడం జరిగిందని ఏది ఏమైనప్పటికీ మా తాత ముత్తాతల నుండి గొర్ల ను మేపుచున్నటువంటి భూమిని లాక్కోవడానికి ప్రయత్నించడం మమ్మల్ని రెచ్చగొట్టడం అవుతుందని, తమ భూస్వలాభం కోసమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని ఎక్కడ కూడా అభివృద్ధి సరిగా చేసిన దాఖలాలు లేవని ఇలాంటి దుస్సాహసాలకు పాల్పడడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు రామ్ నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, సుంకరి సమ్మయ్య, దామెర కనకయ్య, ఆవుల సంపత్, జల్లరు మహేందర్, కర్రే కృష్ణమూర్తి, బూస రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒమిక్రాన్ బీఎఫ్-7 పట్ల భయం వద్దు..

**కాని అప్రమత్తంగా ఉండండి...**

**రాష్ట్రంలోని అన్నీ శాంపిల్స్ జీనోమ్ సీక్వెన్సింగ్ గాంధీ మెడికల్ కాలేజీలోనే.**

**గాంధీలో ప్రస్తుతం 8 మంది కోవిడ్ పేషంట్లు**

**ఐసీయూ బెడ్లు, ఆక్సిజన్ లకు కొరత లేదు**

**గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు**





**సికింద్రాబాద్, డిసెంబర్ 22 (ప్రజామంటలు):** కరోనా కొత్త వేరియంట్ గురించి భయం అవసరం లేదని, కాని అప్రమత్తంగా మాత్రం ఉండాలని, కనీస జాగ్రత్తలు తీసుకుంటే ఫోర్త్ కరోనా వేవ్ నుంచి తప్పించుకోవచ్చని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు పేర్కొ న్నారు. కొత్త కరోనా వేరియంట్ ఒమిక్రాన్ బీఎఫ్-7 పై ఆయన మాట్లాడుతూ.... చైనా లో కొత్త వేరియంట్ విజృంభించడానికి కారణం అక్కడి వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లతో పాటు యాంటీ బాడీస్ పెరగాలన్న ఉద్దేశ్యంతో అక్కడ వ్యాక్సినేషన్ పూర్తి స్థాయిలో జరగకపోవడమే నని అన్నారు. అక్కడికి మన దేశానికి చాలా తేడాలున్నాయని, ప్రస్తుతం ప్రపంచంలోని అమెరికా, జపాన్, కొరియా, బ్రెజిల్, చైనా దేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా మన దగ్గర కూడ కోవిడ్ జాగ్రత్తలు పాటిస్తే మేలు అని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఒమిక్రాన్ ఎక్స్బీబీ వేరియంట్ ఉందని, గాంధీ ఆసుపత్రిలో ప్రస్తుతం 8 మంది కోవిడ్ పాజిటివ్ పేషంట్లకు ట్రీట్మెంట్ ఇస్తున్నామన్నారు. 25 కోవిడ్ బెడ్లు ఉన్నాయని, అవసరమైతే బెడ్ల సంఖ్య పెంచుతామన్నారు.ఆక్సిజన్‌కు, ఐసీయూ బెడ్ల కొరత లేదన్నారు.

**రాష్ట్రంలోని శాంపిళ్ళ జీనోమ్ సీక్వెన్సింగ్ ఇక్కడే..**

రాష్ట్రంలో ఎక్కడా కోవిడ్ కేసులు నమోదు అయినా..సదరు పాజిటివ్ పేషంట్ల శాంపిల్స్ జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం గాంధీ మెడికల్ కాలేజీ మైక్రోబయాలజీ ల్యాబ్ కు పంపాలని వైద్య శాఖ ఉన్నతాధికారులు నిర్ణయించారని డా.రాజారావు తెలిపారు. జీనోమ్ సీక్వెన్సింగ్ చేయడం వలన సోకిన వైరస్ ఏ వేరియంట్ అనేది తెలుస్తుందన్నారు. ఈ మేరకు అన్నీ ఏర్పాట్లు చేశామన్నారు.

**ఈ జాగ్రత్తలు తప్పని సరి:**

ప్రతి ఒక్కరు కోవిడ్ జాగ్రత్తలు పాటించాలని, చేతులు ఎప్పటికప్పుడు శానిటైజర్ , సబ్బుతో శుభ్రంగా ఉంచుకోవాలని, మాస్కు తప్పనిసరిగా ధరించాలని రాజారావు పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు చేతులను ముక్కు, ముఖానికి, నోటికి తాకించవద్దని, ఎక్కువ రద్దీలో సంచరించకుండా, క్లోజ్ గా మూవ్ కాకుండా ఫిజికల్ డిస్టేన్స్ పాటించాలని కోరారు. వైరస్ సోకడం వలన గతంలో కోవిడ్ వచ్చిన వారికి పోస్టు కోవిడ్ సమస్యలు తీవ్రంగా మారి లైఫ్ రిస్కుగా మారే ప్రమాదం ఉందన్నారు. యాంగ్జయాటీ, డిప్రెషన్, సడెన్ డెత్ అయ్యే అవకాశం ఉందన్నారు. మైల్డ్ సింప్టమ్స్ ఉన్నవారు తమకు ప్రమాదం లేకున్నప్పటికీ వీరివలన పిల్లలు, వృద్దులు, గర్భిణీలకు సులభంగా వైరస్ సోకే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. కిడ్నీ, లివర్, లంగ్స్, డయాబెటిక్ పేషంట్లు రద్దీ ప్రాంతాల్లో తిరగకపోవడం బెటర్ అని అన్నారు.

## మోడీ నేతృత్వంలో దేశంలో ఆకలి, నిరుద్యోగం పెరిగింది

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల మల్లేష్**

**జనగామ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మోదీ పాలనలో దేశంలో ఆకలి, నిరుద్యోగం, నిరక్షరాస్యత పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ అన్నారు. గురువారం జిల్లా అధ్యక్షుడు మండల గట్టుమల్లు అధ్యక్షతన గబ్బెట గోపాలరెడ్డి భవన్ జనగామలోజరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సులో ఎన్. బాలమల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాలు కావస్తున్న దేశ ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. దేశంలో ఆకలి చావులకు గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భారత దేశం ఆకలి సూచికలో 107 స్థానంకు పడిపోయిందని విమర్శించారు. కోవిడ్ కాలంలో ఉపాది అవకాశాలు పూర్తిగా సన్నగిల్లి పోయాయన్నారు. మరోవైపు అంబానీ ఆదానికి అపారమైన సంపద దోచిపెడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అమ్ముతు న్నారన్నారు. జాతీయ ఉపాధి హామీ పతాకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర జరుగుతోందని అన్నారు. బికెఎంయు జాతీయ ఉపాధ్యక్షుడు టీ. వెంకట్రాములు మాట్లాడుతూ.... దేశంలో వ్యవసాయ కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు ఎం.పి. లు పార్లమెంట్ లో పోరాడి సాధించుకున్న జాతీయ ఉపాది




చట్టాన్ని తీసుక వస్తే మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి సన్నాహాలు చేస్తోందని అన్నారు. ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్, ఉపాధ్యక్షుడు నల్ల పెద్ద మైసయ్య, బంటు పాండు, దండుగుల ఐలయ్య, మోతే వెంకటయ్య పిట్టల కుమార్, బర్ల అంజయ్య, రాడపాక సత్తయ్య సముద్రాల రాజు, శాడ ఎల్లయ్య, సీపీఐ నాయకులు సొప్పరి సోమయ్య, నాగరాజు, మహిళ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు. జనవరి 31న జిల్లా జనరల్ బాడి సమావేశం నిర్వహించి ఇండ్ల స్థలాలపై పోరాడాలని సమావేశం తీర్మానం చేసింది.

## రైతుల ఆత్మహత్యల సాక్షిగా కిసాన్ దివాస్ రైతు సంక్షేమానికి చిత్తశుద్ధి ప్రణాళికలు అనివార్యం

**( నేడు కిసాన్ దివాస్ ...సందర్భంగా ప్రత్యేక కథనం )**

భారతదేశానికి పర్యాయపదమే వ్యవసాయ దేశం... దేశానికి వెన్నెముక రైతు...నేటికీ దేశ జనాభాలో సగం కంటే ఎక్కువ మంది వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారు. ఐదవ ప్రధానిగా చౌదరి చరణ్ సింగ్ అన్నదాతల ప్రయోజనాల కోసం, వ్యవసాయం అభివృద్ధికై అనేక కార్యక్రమాలు నిర్వహించి వారి అభ్యున్నతికి దోహదపడేలా చేసారు. దేశంలోనే అనుభవజ్ఞుడైన రైతుగా రైతుల ప్రయోజనాలకోసం ఎన్నోరకాలుగా సేవలు అందించారు. చేసిన సేవలను, కృషిని గుర్తించి అతని పుట్టిన రోజు జ్ఞాపకార్థముగా డిసెంబర్ 23 వ తేదీని రైతు దినోత్సవంగా జరుపుకోవాలని 2001 లో భారత ప్రభుత్వం నిర్ణయించగా, అప్పటినుంచి కిసాన్ దివాస్ గా రైతు ఉత్సవాలు చేస్తున్నారు. దేశం బ్రిటిషువాళ్ళ ఆదీనంలో ఉన్నప్పుడు స్వాతంత్రంకోసం పోరాటం చేసాడు, స్వాతంత్రం వచ్చాక రైతులకోసం కృషి చేయడం ప్రారంభించారు. నేటి రాజకీయాలు పూర్తిగా కలుషితంగా మారడం వలన దేశానికి వెన్నెముక గా నిలిచిన రైతు, నేడు దగా పడే పరిస్థితులు దాపురించాయి. గొప్పగా బ్రతికిన రైతు నేడు దయనీయ స్థితిలోకి చేరుకున్నాడు. రైతుకు సహకారం లేకపోవడం వలన, అప్పుల బాధకు, కల్తీ విత్తనాలకు, కల్తీ ఎరువులకు తట్టుకోలేక అర్థాంతరంగా తనువు చాలిస్తున్నాడు. రేయనక, పగలనక కష్టపడి పంట పండిస్తే ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం వలన పెట్టిన పెట్టుబడితో పాటు అప్పుల భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతును బ్రతికించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించి, వ్యవసాయ



అభివృద్ధికి, రైతు సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన అవసరం ఉంది. రైతే లేకపోతే మనిషి మనుగడనే కష్టం...అన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలి.. రైతుల ఆత్మహత్యల సాక్షిగా నేడు కిసాన్ దివాస్ ....

ప్రెసిడెంట్,
వై. సంజీవ కుమార్
స్కై ఫౌండేషన్ , 9393613555

## భారత రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా, ర్యాలీ

**సైదాపూర్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** భారత రాష్ట్ర సమితి పార్టీ జాతీయ శాఖ పిలుపుమేరకు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశం సంసారం భారత రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా ర్యాలీ నిర్వహించబడును. ఉపాధి హామీ పథకంను వ్యవసాయం నాకు అనుస అనుసంధానం చేయాలని మరియు పేద కుటుంబాలకు ఉపయోగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అనుకూలంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరు గారిచే ప్రయత్నం కుట్రలు చేస్తూ నందునకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రము పై వివక్షపూరిత వైఖరిని నీరసంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో మహా ధర్నా తెలంగాణ చావుకు నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించబడును. భారత రాష్ట్ర సమితి మండల శాఖ అధ్యక్షు వే- సైదాపూర్ సోమారపు రాజయ్య మాట్లాడడం జరిగింది. శుక్రవారం సమయం 10 గంటలకు స్థలం తెలంగాణ చౌక్ కరీంనగర్ జిల్లా మంత్రి గంగుల కమలాకర్ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు వి రామకృష్ణ రావు ఆధ్వర్యంలో మహాధర్న జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమానికి మండల నాయకులు ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు రైతులు అభిమానులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం, ప్రజలకు శాపం

**గోల్నాక కార్పొరేటర్ ఆవేదన**

**సికింద్రాబాద్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** అంబర్ పేట నియోజకవర్గంలోని గోల్నాక డివిజన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గతంలో గోల్నాక చౌరస్తాలో జరిగిన ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడగా, తాజాగా నింబోలి అడ్డాలో గోడ కూలి ఇద్దరు చిన్నారులు చనిపోవడం దురదృష్టకరమన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికే డిప్యూటి కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ కిందిస్థాయి అధికారులు, సిబ్బందిలో మార్పు రావడం లేదన్నారు. సంబందిత అధికారుల నిర్లక్ష్యంపై త్వరలో మంత్రి కేటీఆర్, జీ.హెచ్.ఎమ్.సీ మేయర్,కమిషనర్ ను కలవనున్నట్లు కార్పొరేటర్ లావణ్య పేర్కొన్నారు.

## అధికార కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొడుకు

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వైఎస్ఆర్ టిపి**

**జగిత్యాల డిసెంబర్ 22 (ప్రజామంటలు):** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కుమారుడు అధికార కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తరహాలో చెక్కులు పంపిణీ



చేస్తున్నాడని ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ వైఎస్ఆర్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. గురువారం కోరుట్ల నియోజకవర్గ పరిధిలో కళ్యాణలక్ష్మి, షాధిముభారక్ చెక్కులను ఎమ్మెల్యే కొడుకు సంజయ్ రావు ప్రజలకు పంపిణీ చేసి రాజ్యాంగ విరుద్ధ వ్యవహారాలకు శ్రీకారం చుట్టడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొందిన ప్రజాప్రతినిధులను అవమానించినట్లని చట్ట విరుద్ధముగా ప్రభుత్వ చెక్కులను ప్రైవేటు వ్యక్తి ఎలా పంపిణీ చేస్తాడని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఆయన వైఎస్ఆర్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్ ను కోరారు. ఆయన వెంట నాయకులు కాముని గంగాధర్ ఉన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**జగిత్యాల డిసెంబర్ 22 (ప్రజామంటలు):** స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు



గణితంపై క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించినారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించినారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ.... గణితం నిత్యజీవితంలో ఒక భాగమని సాధన ద్వారా ఎలాంటి సమస్య అయినా సులువుగా పరిష్కరించే మార్గాన్ని గణితం బోధిస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, పిజి కళాశాల ప్రిన్సిపల్ పి. వెంకట రమేష్, అధ్యాపకులు మల్లేశం, మనీషా, యమున, అనిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ మకరంద

**మల్లాపూర్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మండలం లోని పలు గ్రామాలను సందర్శించిన అదనపు కలెక్టర్ మంద మకరంద మొగిలిపేట గ్రామంలోని



ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణం, ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణం మరియు వాటర్ ట్యాంక్ నిర్మాణం తదితర పనులను పర్యవేక్షించారు. అంచనా విలువ యొక్క పత్రము లేకపోవడంతో సంబంధిత అధికారిపై మండిపడ్డారు. జరుగుతున్న పనుల వేగంపై హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల నాగరాజు, ఉపసర్పంచ్ సామ రవీంధర్, జడ్పీటీసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ రవీంధర్, ఎంపిడివో రాజశ్రీనివాస్, కార్యదర్శి సౌజన్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లింగన్న, గంగాధర్, కారోబార్ గోల్కొండ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనం నడిపితే ఇకపై ఛీటింగ్ కేసులు

**వరంగల్ పోలీస్ కమిషనర్**

**హన్మకొండ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ ట్రాఫిక్ సంస్కరణల్లో భాగంగా ఇక వాహనాలపై నంబర్ లేకుండా వాహనం నడిపితే వాహనదారుడిపై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని వాహనదారులకు హెచ్చరించారు. ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వాహనదారులకు హెచ్చరించారు. ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వాహనదారులను కట్టడి చేయడంతో పాటు చోరీ వాహనాలను గుర్తించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వచ్చే జనవరి మొదటి తారీఖు నుండి నంబర్ లేకుండా వాహనం నడిపే వాహనదారులపై ఛీటింగ్ కేసు నమోదు చేయబడుతుందని. అలాగే ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనంపై ఫ్యాన్సీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు ఏర్పాటు, ఉద్యేశపూర్వంగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్లు మార్పు చేసిన, నంబర్లపై స్టిక్కర్లుగాని, నంబర్ ప్లేట్ కనిపించకుండా మాస్కులను తగిలించిన, నంబర్ ప్లేట్లు వంచిన వాహనదారులపై కూడా ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని. ముఖ్యంగా వాహనాదారులు తమ వాహనాలకు రవాణా శాఖ రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయించిన కూడా వాహనదారులు తమ వాహనాలపై రిజిస్ట్రేషన్ నంబర్లు ఏర్పాటు చేసుకోకుండా వాహనం నడిపిన అలాంటి వాహనదారులపై కూడా ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.



## కళాబృందంచే కరోనా వైరస్‌పై అవగాహన

**తరిగొప్పుల డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో కలెక్టర్ మరియు



పౌర సంబంధింత శాఖల వారి ఆదేశాల మేరకు కళ బృందంచే యంపిపి హరిత ఆద్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ దగ్గర కరోనా వైరస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యం.పి.పి. మాట్లాడుతూ.... కరోనా వైరస్ మళ్లీ వస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. ఎంపీడీవో జయరావు గ్రామపంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

## వాజపేయి జన్మదినం సందర్భంగా
# ఉచిత కంటి వైద్య శిబిరం

**తరిగొప్పుల డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మండలంలోని బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆద్వంర్యలో భారత మాజీ ప్రధానమంత్రి వాజపేయి జన్మదినం సందర్బంగా సోలీపూర్ గ్రామంలో ఈనెల 25న ఉచిత



కంటి వైద్య శిభిరం నిర్వహించ నున్నట్లు అన్నారు. సోలీపూర్ లో పర్యటించిన నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బెజాడి బీరప్పలు ఈ సందర్బంగా మాట్లాడుతూ.... దివంగత మాజీ ప్రధాని వాజపేయి జన్మదినం సందర్బంగా హన్మకొండ లోని శరత్ కంటి దవాఖాన డాక్టర్లు సోలీపూర్ లో కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి కంటి అద్దాలు అవసరం ఉన్నవారికీ ఇక్కడే కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు ఇస్తారని, ఆపరేషన్ అవసరం ఉన్న వారికీ హన్మకొండలో శరత్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేసి ప్రయాణ ఖర్చులు కూడా ఇస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అంకుషాపూర్, పోతారం కూటిగల్ గ్రామాలతో పాటు కంటి సమస్యలు ఉన్నవారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామ్ నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన జనగామ జిల్లా ఉద్యమకారులు

**జనగామ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా సాధనలో పాల్గొన్న ఉద్యమకారులు గురువారం కోర్టుకు హాజరయ్యారు. గత ఐదు సంవత్సరాలుగా



జిల్లా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లి ఇంకా కోర్టు చుట్టూ ఇబ్బందులు పడి తిరుగుతున్న ఉద్యమకారులపై ఉన్న కేసులు వెంటనే కొట్టి వేయాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల జనవరి 13వ తారీకు వాయిదా పడింది. కోర్టుకు హాజరైన వారిలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, ఓ బి సి జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిచంద్రగుప్త, జాక్ సభ్యులు మంగళంపల్లి రాజు, మంతెన మణి, ఆకుల సతీష్, తిప్పారపు విజయ్, ఎండి మాజీద్, లాయర్ సిద్ధిరాములు, ఎం.డి. సాదిక్ అలీ ఉన్నారు.

## ధర్మపురి స్వామివారిని దర్శించుకున్న
# ఉపలోకాయుక్త నిరంజన్ రావు

**ధర్మపురి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** శ్రీలక్ష్మి నరసింహా స్వామి వారి దేవస్థానంనకు తెలంగాణ రాష్ట్ర ఉప లోకాయుక్త నిరంజన్ రావు కుటుంబ స్వామివారి దర్శనం చేసుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం



ప్రకారం మేళతాళాలతో స్వాగతం పలికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం రెనవేషన్ కమిటి సభ్యులు ఇందారపు రామయ్య, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ లు శ్రీస్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రదాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, రెనవేషన్ కమిటి సభ్యులు సంగెం సురేష్, ఇనగంటి రమ వెంకటేశ్వరరావు, వేముల నరేష్, చుక్క రవి, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, స్థానిక ఎస్సై కిరణ్ కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

## భోలక్ పూర్ కృష్ణవేణి
# టాలెంట్ స్కూల్‌లో మాథ్స్ డే

**సికింద్రాబాద్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస




రామానుజులు జయంతిని పురస్కరించుకొని నేషనల్ మాథ్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా చిన్నారి స్టూడెంట్స్ గణితపు మోడల్స్ (నమూనాలు) లను తయారు చేశారు. గణితపు మోడల్స్ ను విద్యార్థులకు వివరించిన టీచర్లు, వారిలో ఉన్న గణితం భయాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. ఈసందర్బంగా నిర్వహించిన మాథ్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు, బోధన సిబ్బంది జ్యోతి, సంగీత, విజయ, ఐలయ్య, మోనిక, శైలజ, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మతం పేరుతో, మత పిచ్చితో
# రాజకీయాలు చేసేవాళ్లు మూరులు

**పాలకుర్తి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** "మతం పేరుతో, మత పిచ్చితో కొంతమంది రాజకీయాలు చేసే వాళ్ళు ఉన్నారు. వారికి మతం మీద కంటే వారి స్వార్ధమే ముఖ్యం. మత పిచ్చితో రాజకీయాలు చేసేవాళ్లు మూరు?లు" అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీలకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అందిస్తున్న నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం గురువారం పాలకుర్తి మంత్రి క్యాంప్ కార్యాలయంలో క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు కొత్త దుస్తులను అందించి, కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించి, క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఫాస్టర్స్ ప్రత్యేక ప్రార్థనలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ కి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి, రాష్ట్ర ప్రజలకు శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు మన అందరినీ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. ఇజ్రాయిల్లో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా క్రీస్తు ప్రభువు అయ్యారు. ప్రపంచం అంతటా ఆరాధిస్తున్నారు. అన్ని మతాలను అందరూ గౌరవించాలి. అభిమానించాలి. మనకు రాముడు, విష్ణువు శివుడు, దేవుళ్ళుగా ఉన్నారు. ముస్లిం లకు అల్లా, క్రిస్టియన్లకు క్రీస్తు ఉన్నారు. ఈ మతం, ఆ మతం పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నం చేయొద్దు. కొన్ని రాజకీయ పార్టీలు గానీ, విశ్వాసం లేనోళ్ళు చిచ్చులు పెట్టి మతాల పేరు మీద రాజకీయం చేస్తున్నారు. భగవంతుని మీద ప్రేమ కంటే మత పిచ్చితో రాజకీయాలు చేసేటోళ్లను మూరు?లు అంటారు. అన్ని మతాలను గుర్తించిన మహానుభావుడు సీఎం కేసీఆర్. ప్రతి పండగను ప్రభుత్వ పండగగా గుర్తించారు. గతంలో ఎవరూ ఇలా చేయలేదు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అన్నీ మతాలకు ఇంత విలువ ఇచ్చి జరిపిస్తుంది సీఎం కేసీఆర్ గారు ఒక్కరే. గతంలో ఏ మతం వాళ్ళు ఆ మతం పండగలను వాళ్ళే చేసుకునే వారు. దసరాను హిందువులు, రంజాన్ ను ముస్లింలు, క్రిస్మస్ ను క్రిస్టియన్లు చేసుకునే వారు. కానీ సీఎం కేసీఆర్ వచ్చాకే అన్ని మతాల పండగల్లో అన్ని మతాల వారు పాల్గొనేలా రాష్ట్ర ప్రభుత్వ పండుగలుగా నిర్వహిస్తున్నారు. ఇపుడు అన్ని పండగల్లో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు పాల్గొనేలా సక్సెస్ చేసింది సీఎం కేసీఆర్. పండగ ఏర్పాట్లు కూడా ప్రభుత్వమే చేస్తుంది. ఇవన్నీ ప్రజలు, అన్ని మతాల వాళ్ళు విశ్లేషించుకోవాలి. పండగల సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నారు. విందులు ఇస్తున్నారు. గతంలో హైదరాబాద్ లో మత కల్లోలాలు ఉండేవి. గత 8 ఏళ్లుగా ఎలాంటి గొడవలు లేకుండా, చిన్న సంఘటన జరగకుండా పండగలు జరుగుతున్నాయి. ప్రభువు అంతట ఉన్నాడు. రాముడు అంతటా ఉన్నాడు. అందరి దేవుళ్ళను అన్ని మతాల వాళ్ళు గౌరవించాలి. కేసిఆర్ వచ్చాకే మాకు అనేక



అధికారాలు ఇచ్చారు. నిధులు ఇచ్చారు. ప్రభుత్వ డబ్బులు కూడా చర్చిలు, మసీదులు, గుడులకు పెట్టే అవకాశం ఇచ్చారు. నేను కూడా నా నిధుల్లో చర్చిలు, మసీదులు, దేవాలయాలకు ఖర్చు పెట్టాను. ఇంకా అవసరం అంటే చర్చిలకు ఇస్తాను. ఇది మన అందరి పండగ. పండగను అందరిదిగా భావించి, క్రిస్మస్ రోజున సర్పంచ్ ముందట పడి కార్యక్రమాల్లో పాల్గొనాలి. ప్రభు ఆశీస్సులు మనకు ఉండడం వల్లే ఈ స్థాయికి వచ్చాం. నేను ఎమ్మెల్యే కాకముందు ఇజ్రాయిల్ పోయాను. అక్కడ మీ మిత్రులు ప్రభువును చూసి రావాలి అంటే నేను జెరూసలేం వెళ్ళాను. కానీ అక్కడికి వెళ్ళాక అక్కడే ఉండాలని అనిపించి రెండు రోజులు ఉన్నాను. దేవుడు అన్ని రూపాల్లో ఉంటారు. ప్రభువు కూడా భగవంతుడే. అన్ని మతాల సహకారం ఆశీర్వాదం మనం తీసుకోవాలి. నిన్న కేసిఆర్ పెద్ద ఎత్తున క్రిస్మస్ విందు ఇచ్చారు. దాదాపు 2 లక్షల 85 వేల మందికి దుస్తులు ఏటా ఇస్తున్నారు. దాదాపు 30 కోట్ల రూపాయలు భోజనాలు, బట్టలకు ఖర్చు చేస్తున్నారు. ఎంత ఇస్తున్నారని కాకుండా దీనిని పేదలకు కేసిఆర్ గారు ఇచ్చిన కానుకగా భావించాలి. దీనిని గుర్తు పెట్టుకోవాలి. మీకు ఏ ఇబ్బంది ఉన్నా మా దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తామని హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రాంరెడ్డి, ఎంపీపీ. నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుసుకురి శ్రీనివాస రావు, మండల రైతు బంధు కన్వీనర్ ఆకుల సురేందర్ రావు, ఫాస్టర్ ఆనంద్, మోజేస్, స్థానిక సర్పంచ్ వీరమనేని యాకంతరావు, ఫ్యాక్స్ చైర్మేన్ అశోక్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నేత్ర అవయవ శరీర దానంపై అవగాహన కలిగి ఉండాలి

**హుస్నాబాద్ 22 డిసెంబర్ (ప్రజామంటలు):** ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే నేత్ర, అవయవ, శరీర దానం పై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం 12 గంటలకు సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ దేవస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ నేత్ర, అవయవ ,శరీర దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్ విద్యార్థులకు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు నేత్ర, అవయవ ,శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏటా 14 లక్షల మంది కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్నారని, అనేక మంది అవయవ లేమితో బాధపడుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ మరణానంతరం తమ వంతుగా నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని కోరారు. నేత్రదానం చేయుటకు ముందు మృతుడి కళ్ళు మూసివేయాలని కళ్ళపై తడి గుడ్డ గాని దూదితో గాని కప్పి ఉంచాలని సూచించారు. ఇటీవల కన్నడ ప్రముఖ నటుడు రాజకుమార్ మృతి చెందగా ఆయన అవయవాలు నలుగురికి అమర్చిన ఘటన ఎంతో స్ఫూర్తినిచ్చిందని, ఆయన జీవితం ఆదర్శప్రాయం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోయ్యడ కొమురయ్య, సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, కొత్తపల్లి రాజేందర్ లు మాట్లాడుతూ.... హుస్నాబాద్ ప్రాంతంలో ఎంతో




మంది నేత్ర ,అవయవ ,శరీర దానానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా నేత్ర, అవయవ, శరీర దాతల కుటుంబ సభ్యులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్ ,రాష్ట్ర కార్యదర్శి కోయ్యడ కొమురయ్య, సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు బూట్ల రాజమల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజేందర్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు వంగ రాజు, సీనియర్ లెక్చరర్ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యెల్లయ్య గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ 'విజ్ఞాన్ నెక్స్ట్ జెన్'లో గణిత దినోత్సవం

**హుజూరాబాద్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో గురువారం శ్రీనివాస్ రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా గణిత దినోత్సవాన్ని







ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితం కి సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం లెక్కలకు సంబంధించి పాటలు పాడారు, శ్రీనివాస రామానుజన్ కి సంబంధించిన నంబర్ 1729 నీ ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ గణితం మన జీవితంలో ఒక భాగమని, గణితం లేనిదే మనం లేమని, గణితాన్ని సమస్య సాధనకు పరిమితం చేయకుండా నూతన కోణంలో బోధించాలని, ఇందులో భాగంగా డిజిటలైజేషన్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, అందులో భాగంగానే ప్రస్తుత విద్యా సంవత్సరంలో 'లీడ్' వారి కరికులాన్ని పాఠశాలలో ప్రవేశపెట్టి మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. అనంతరం పాఠశాల



ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ గణిత బోధనలో కృత్యాలు, ప్రదర్శనలు మిళితమైనప్పుడు విద్యార్థులకు గణితం పై ఆసక్తి పెరిగే అవకాశం ఉంటుందని, గణితాన్ని అంకెలకు సంఖ్యలకు పరిమితం చేయకుండా నిజ జీవితానికి అన్వయించాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న గణితం బోధించే టీచర్లు చందర్, త్రివేణి లను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**జనగామ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** ఉపాధ్యాయ సమస్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, విద్యార్థుల కనీస అవసరాల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు విమర్శించారు. జనగామ జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... గత ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల బదిలీలు లేవని, గత ఏడేళ్లుగా పదోన్నతులు లేవని, ఇప్పటికే పీఆర్సీ వేతన బకాయిల చెల్లింపులు లేవని అన్నారు. మెడికల్ రీ ఎంబర్స్మెంట్ బిల్లులు వేలాదిగా పెండింగులో ఉన్నాయని,సరెండర్ బిల్లులు చెల్లించడమే మర్చిపోయారని, ఒక రకంగా ఉపాధ్యాయుల ఆర్థిక బిల్లుల పెండింగ్ రాస్తే భారతమంత అవుతుందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో రెగ్యులర్



ఎంఇఓలు డిప్యూటీ ఈఓలు లేరని పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్ల పదోన్నతుల అవకాశం పునరుద్ధరణ చేయలేదని విమర్శించారు. ఇక మోడల్ స్కూల్ కస్తూర్బా, సాంఘిక సంక్షేమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ పాఠశాలలు, మైనారిటీ, బీసీ గురుకుల పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను చర్చించేందుకు ఈ నెల 24న జనగామ జిల్లా యూటీఎఫ్ 4వ విద్యా మహాసభలను జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ మహాసభలను పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జనగామ మండల అధ్యక్షుడు గుండా నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుడుగుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కటకం సుధీర్ రెడ్డి, కిషన్, దామోదర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి పంబారట్

**మహాదేవపూర్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో నాగేంద్ర గిరి అయ్యప్ప స్వామి పంబరట్ నిర్వహించారు. అయ్యప్ప స్వామి



దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో డప్పు సప్పులతో ఆటపాటలతో అయ్యప్ప స్వాములు భక్తులు నృత్యాలు చేస్తూ మహాదేవపూర్ పురవీధుల్లో స్వామివారి పంబారట్ నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారికి గంగ స్థానం అభిషేకం చేశారు. కార్యక్రమం అయ్యప్ప గుడి వ్యవస్థాపకుడు చైర్మన్ రమేష్ ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమంలో బెంగళూరు అంబట్ పల్లి సూరారం మహాదేవపూర్ అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# ఎబివిపి ధర్నా

**మహాదేవపూర్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు



మహాదేవపూర్ నగర శాఖ ఆధ్వర్యంలో కాలేజ్ మెయిన్ రోడ్డు వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నగర కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 2200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని ఖాళీగా ఉన్న జెల్ అండ్ డిఎల్ పోస్టులను భర్తీ చేయాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా హాస్టల్ పేట సాయి నగర ఉపాధ్యక్షుడు జోడు వెంకటేష్ సుశాంత్, శేఖర్, అభిలాష్, నగర మహిళా కన్వీనర్ హారిక, అనూష, సాయి లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలు రాగానే ప్రజా సమస్యలు గుర్తస్తయా?
### మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ఎక్కడ విడుదల చేయని రైతు బంధుఒక్క సిరిసిల్ల జిల్లాకు విడుదల చేయడానికి గల కారణమేంది? ఎన్నికలు రాగానే ప్రజా సమస్యలు గుర్తస్తయా? ఎన్నికలు రాగానే బీఆర్ఎస్ జిమ్మిక్కులు స్టార్ట్. సెస్ ఎన్నికల్లో అధికార పార్టీ నేతలకు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సెస్ డైరెక్టర్ ఎన్నికలో బరిలోనున్న అభ్యర్థులను గెలిపించాలని వీడియో ద్వారా సందేశం పంపిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్.




## బహుజన సమాజ్ పార్టీ జిల్లా
# ఉపాధ్యక్షునిగా బండారి సదానందం

**సైదాపూర్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** హుజురాబాద్ కరీంనగర్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామము పద్మశాలి కులాస్తుడైన సామాజిక సేవ కార్యకర్త హుజురాబాద్ జడ్పిటిసి కి ఇండిపెండెంట్గా పోటీచేసి మండల ప్రజలకు పరిస్థితిదైన బండారి సదానందంను బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది తన నియమానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సమ్మయ్య నార్త్ జోన్ మహిళా కన్వీనర్ ఆకిన పెల్లి శిరీష, రాష్ట్ర కార్యదర్శి ఉరుముల్ల విశ్వం, రాష్ట్ర ఈసీ మెంబర్ జక్కని సంజయ్, మహిళా జోన్ కన్వీనర్ జన స్వరూప లకు సదానందం ధన్యవాదాలు తెలిపారు. అలాగే సదానందంకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బిఎస్పి పార్టీ నాయకులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మేకల రవీందర్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్ హుజురాబాద్ ఇంచార్జ్ మారేపల్లి మొగిలి మంద సమ్మయ్య మహిళా నాయకురాలు విడిదొడ్డి స్వప్న శనిగరపు కరుణ రామ్ శ్రీనివాస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### ఎల్కతుర్తి సి.ఐ. శ్రీనివాస్

**భీమదేవరపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** సైబర్ నిరాల పట్ల పూర్తి అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకులో సైబర్



మోసగాళ్ల బారి నుండి డబ్బులు పోగొట్టుకోకుండా ఉద్యోగస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకొత్త వ్యక్తుల మాటలు నమ్మరాదని, ఆన్లైన్ ద్వారా లావాదేవీలు, తెలియని మెసేజ్ లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలు చెబుతూ, బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని ఆశ చూపి ఆన్లైన్లో డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపిన మెసేజ్ లకు స్పందించవద్దని వివరించారు. ఒకవేళ అనుకోకుండా సైబర్ నేరగాళ్ల బారినపడి డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే 125260 లేదా డయల్ 100 నెంబర్లకు ఫోన్ చేసి డబ్బులు పోగొట్టుకున్న విషయం ఫిర్యాదు చేయాలని సిఐ సూచించారు. తమ అకౌంట్ లో డబ్బులు పోయిన 24 గంటల్లోపుగా తెలిపిన నెంబర్లకు ఫిర్యాదు చేస్తే, పోగొట్టుకున్న డబ్బులు వెనక్కి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో
# గణిత దినోత్సవ వేడుకలు

**బెల్లంపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ యం. రాజా రమేష్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసారు. పాఠశాలలో గణిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... పురాతన కాలం నుండి ఆర్యభట్ట, మహావీరుడు వంటి గణిత శాస్త్రంలో గణనీయమైన కృషి చేసిన అనేక మంది పండితులు ఉన్నారు. వారిలో శ్రీనివాస రామానుజన్ ఒకరు. శ్రీనివాస రామానుజన్ చిన్నతనం నుండే తన మేధో శక్తిని చాటారు. అతను సంఖ్యా సిద్ధాంతం, అనంతశ్రేణి మొదలైన ప్రాథమిక మరియు అద్భుతమైనదిగా పరిగణించబడే రచనలు చేశారు. శ్రీనివాస రామానుజన్ జన్మ దినం అయినా డిసెంబర్ 22న దేశ వ్యాప్తంగా గణిత దినోత్సవాన్ని జరుపుకొంటారు. ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకోని గణితంలో పట్టు సాదించాలన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు మరియు గణిత నమూనాల ప్రదర్శనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టార్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజా రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## వధూ వరులను ఆశీర్వదించిన బొల్లిశెట్టి శివయ్య

**అక్కన్నపేట 22 డిసెంబర్ (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం మోత్కులపల్లి గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన కేడిసిసి బ్యాంక్ చైర్మన్ శివయ్య వైస్ చైర్మన్ ఐలయ్య, అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగ



పల్లి ఐలయ్య, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బంక చందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంబాబు నాయక్, మాజీ ఎంపీటీసీ మేక రమేష్, అక్కనపేట యూత్ అధ్యక్షులు దాము, గొర్ల శ్రీకాంత్ మోత్కులపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గొర్ల సారయ్య, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, మేక చిన్న రమేష్ పాల్గొన్నారు.

## చెద్దర్లు బ్లాంకెట్స్ పంపిణీ చేసిన ప్రీతం రావు

**జనగామ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** చలి తీవ్రత దృష్ట్యా నిరుపేద కుటుంబాలు చిన్న పిల్లలకు చెద్దర్లు బ్లాంకెట్స్ పంపిణీ చేసి మానవత్వం



చాటుకున్న నెల్లుట్ల నరసింహారావు కుమారుడు ప్రీతం రావు. ఈ కార్యక్రమాన్ని జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కుటుంబాలకు స్థానిక జనగామ రైల్వే స్టేషన్ బస్టాండు ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంతాలలో నిలువ నీడలేని నిరాశ్రయులకు రోడ్ సైడ్ జీవిస్తున్న వారికి చెద్దర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ తండ్రి ఆలోచన ఆశయంలో ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ ప్రీతం మానవత్వాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ రిపోర్టర్ సుంచు శ్రీకాంత్, టిఆర్ఎస్ యువ నాయకులు బొట్ల సాయి, పంతులు ప్రభాకర్, జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు కొయ్యడ రవి, నిల శ్రీకాంత్, బింగి నరసింహులు, లకన్ సింగ్, సల్ల మహేష్ బాలు వినోద్ భాను, సాయి, నరేష్ పాల్గొన్నారు.

## జాతీయ ఇంధన పొదుపు ముగింపు వారోత్సవాల్లో అవార్డు అందుకున్న బాలు నాయక్


**జనగామ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** సహజ సిద్దంగా లభించే ఖనిజ సంపదను పొదుపుగా వాడుకుని రాబోయే తరానికి అందించే లక్ష్యంగా విస్తృతస్థాయిలో ప్రచారం చేసి చైతన్య పరుస్తున్న జనగామ జిల్లాకు చెందిన




విద్యుత్ ఉద్యోగి బాలు నాయక్ ను జాతీయ ఇంధన పొదుపు ముగింపు వారోత్సవాల్లో అవార్డు ను జ్ఞాపికను అందజేశారు. సుమారు ఇప్పటి వరకు 20 పాఠశాలలో విద్యుత్ పొదుపు వాడకం, ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలో భాగంగా తీరిక సమయాల్లో సమీపంలో ఉన్న పాఠశాలలో అవహగానలు సదస్సులు బాలు నేటికి నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ విశ్వేశ్వర భవన్ జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాఖ తరుపున జ్ఞాపిక ప్రశంస పత్రంతో అవార్డు దక్కింది. ఈ అవార్డును చైర్మన్ శ్రీనివాసాచారి, చైర్మన్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమినర్ బి. జనార్ధన్ రెడ్డి చేత సన్మానించబడ్డారు. బాలు కు అవార్డు రావడం పట్ల జనగామ జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ వేణుమాదవ్ ఉద్యోగులు అభినందించారు.

## న్యూ పల్సర్ పి. 150 లాంచ్

**మెట్ పల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణం వెంకట్రావుపేట్ లో విజేత ఆటో మొబైల్స్ బజాజ్ షోరూం వారి కోరిక మేరకు ముఖ్యఅతిథిగా హాజరై న్యూ పల్సర్ పి 150 ని లాంచ్ చేసిన బిజెపి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డా. జె.యన్. వెంకట్ అనంతరం జె.యన్ వెంకట్ ని సన్మానించిన



బజాజ్ షోరూం యాజమాన్యం సిబ్బంది, ఈ కార్యక్రమంలో బిజెపి కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షులు బొడ్ల రమేష్, రాఘవపేట్ ఎంపీటీసీ అరె రాజేందర్, ముస్లిం మెట్ పల్లి కమిటి అధ్యక్షులు కుతుబ్, బాలు, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏబివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం విద్యార్థులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ శవయాత్ర ర్యాలీ నిర్వహించి స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను ఏబీవిపీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు రాపాక సాయి మాట్లాడుతూ.... ఎంతో మంది విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఇప్పటికి విద్యార్థులు బాధలు పడుతున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటికీ అమలు కాలేదని, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ల వేంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు లేక అద్దె భవనాల్లోనే ఉన్నాయి సంక్షేమ హాస్టల్లో వెల్లదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, వేంటనే



విద్యార్థులకు ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మనువాడ నందు, జోనల్ ఇంచార్జులు, రాజు, అంజి, మణికంత, నరేంద్ర మహేష్ సాయికుమార్ సాయి చరణ్ నిఖిల్ అజయ్ రాజ్ కుమార్ శివమణి, వెంకటేష్, సునీల్ శివ, పాల్గొన్నారు.

## బీసీల జనగణన రిజర్వేన్ల పెంపుకై
# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్

**జనగామ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** భారత దేశంలో బీసీల వెనుకబాటుకు నాటి నుంచి నేటి వరకు పాలకులే కారణమని జిల్లా ఇన్చార్జి నీర్మాల రత్నం అన్నారు. బహుజన సమాజ్ పార్టీ జనగామ నియోజకవర్గ స్థాయి సమావేశం కార్యక్రమానికి జేరుపోతుల కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి నీర్మాల రత్నం విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ 27 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం కుల గణన రిజర్వేషన్ల పెంపు గూర్చి రాష్ట్ర వ్యాప్త సభలు సమావేశాలు అవగాహన సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 27న జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీలలో పనిచేస్తున్న బీసీ నాయకులు, మేధావులు, విద్యార్థులు, కవులు, కళాకారులు, నిరుద్యోగులు, మహిళలు, బీసీ కుల సంఘాల నాయకులు, రిజర్వేషన్లు కోరుకునే ప్రతి ఒక్క బీసీ నాయకులు, మహిళా నాయకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు నాగులపల్లి అశోక్ ఉపాధ్యక్షులు బక్క మారయ్య, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఇరుగు మహేందర్, మడిపడిగ చంద్రశేఖర్, పట్టణ ఇన్చార్జి రోడ్డ



సుధాకర్ మండల ఇన్చార్జి లు జేరిపోతుల మల్లేశం గూడూరు రాజు, జేరిపోతుల రఘు రొడ్డ శంకర్ 30వ వార్డ్ ఇంచార్జ్ పాలమకుల రమేష్ పాల్గొన్నారు.

# కొత్తపల్లి కల్వర్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**కల్వర్టును ఢీకొని ట్రాలీ బోల్తా**

**9 మందికి తీవ్ర గాయాలు**

**ట్రాలీలో ఇరుక్కుపోయిన వృద్ధురాలు**

**గ్యాస్ కట్టర్ సహాయంతో రక్షించిన పోలీస్ సిబ్బంది**

**భీమదేవరపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తపల్లి వద్ద హన్మకొండ సిద్దిపేట రహదారిపై గురువారం ఉదయం ఓ ట్రాలీ కల్వర్టును ఢీకొంది. ఈ ఘటనలో ట్రాలీ ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా అందులో వృద్ధురాలు ఇరుక్కుపోయింది. ఈ సమయంలో ఒకే కుటుంబానికి చెందిన 9 మందికి వ్యక్తులు ఉన్నారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ అందించిన వివరాల మేరకు చల్లా నాగేశ్వరరావు అనే వ్యక్తి గుంటూరు జిల్లా, ఈపూరు మండలం, యానిమేల్ల గ్రామానికి చెందిన ఇతను సెంట్రింగ్ పనులు చేస్తూ ఉంటాడని తెలిపారు. ఉపాధి కోసం సెంట్రింగ్ పని నిమిత్తం తన కుటుంబంతో ట్రాలీ వాహనంపై భద్రాచలం నుండి సిద్దిపేట బయలుదేరారు. మార్గమధ్యంలో కొత్తపల్లి వద్ద కల్వర్టుకు ఢీకొని, ట్రాలీ కల్వర్టులో బోల్తా పడింది. విషయం తెలిసిన వెంటనే హుటా హుటిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పీసీ వెంకన్న సంఘటన స్థలానికి చేరుకున్నారు. రెండు జేసిబిల సహాయంతో గ్యాస్ కట్టర్లు పిలిపించి ట్రాలీ లోపలి నుండి క్షతగాత్రులను బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి ఎల్కతుర్తి సీ.ఐ. శ్రీనివాస్ చేరుకొని పరిస్థితిని





సమీక్షించారు. ఎస్.ఐ. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్ట పర్చాలి

**సెంట్రల్ జిల్లా బీజేపీ సమావేశంలో**

**మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి**

**సికింద్రాబాద్ డిసెంబర్ 22 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజల్లో నానాటికీ అభిమానం పెరుగుతోందని, రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఆయా ఎన్నికల్లో గణనీయంగా పెరిగిన ఓట్ల శాతమే అందుకు ఉదాహరణ అని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం సిటీలోని బర్కత్ పూర లోని బీజేపీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో జరిగిన బీజేపీ అనుబంధ కమిటీలు, సెంట్రల్ జిల్లా, సికింద్రాబాద్ మహంకాళి జిల్లాల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన ప్రసంగించారు. పార్టీ మరింత పటిష్టతకు బూత్ స్థాయి నుంచి ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ప్రదీప్ కుమార్, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా పార్టీ అద్యక్షుడు శ్యామ్ సుందర్, సెంట్రల్ జిల్లా ప్రెసిడెంట్ గౌతంరావు, సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, రెండు జిల్లాల పరిధిలోని జీహెచ్ఎమ్సీ



కార్పొరేటర్లు, కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం హాజీపురా లో పిచ్చి కుక్కల స్వైర విహారం. కుక్కల దాడిలో గాయపడిన చిన్నారులు, ఆసుపత్రికి తరలింపు.

## వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన భవాని

**మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య, ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్**

**చేతుల మీదుగా ప్రశంసా పత్రం**

**భీమదేవరపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** హన్మకొండ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన - 2022 ఎగ్జిబిట్స్ పోటీలలో మండలంలోని కొత్తకొండ



జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని భవాని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనది. ఈ సందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య, ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ప్రశంస పత్రంతో పాటు 1000 రూ.ల నగదు బహుమతి, షీల్డ్ అందుకుంది. భవానీ (ఎల్పిజి గ్యాస్ యాక్సిడెంట్ ప్రివెన్షన్) గ్యాస్ వలన జరిగే ప్రమాదాల నుండి కాపాడుకోవడం ఎలా అనే అంశంపై చక్కగా వివరించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు గైడ్ టీచర్ దయాకర్ తెలిపారు. సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. సునీతా రాణి అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు.

## శాతవాహన యూనివర్సిటీ కెప్టెన్ గా
## గొల్లపల్లి మండల వాసి 'ప్రేమ్ కుమార్'

**గొల్లపల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** ఈనెల 23 నుండి 27 వరకు చెన్నైలో జరిగే వాలీబాల్ పోటీలకు శాతవాహన యూనివర్సిటీ జట్టుకు గొల్లపల్లి మండలం చందోలి నివాసి అచ్చ ప్రేమ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ సందర్భంగా చెందోలి సర్పంచ్ అలిశెట్టి రవీందర్ అభినందించారు. గొల్లపల్లి మండల వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గురిజాల బుచ్చిరెడ్డి, కార్యదర్శి జగన్, ఉమేష్, తాజుద్దీన్, కటుకూరి రమేష్ పలువురు అభినందనలు తెలిపారు.




# అర్ధరాత్రి దొంగల బీభత్సం

**మెట్ పల్లి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో అర్ధరాత్రి దొంగల బీభత్సం అర్ధరాత్రి దాటిన తర్వాత డిపో నుంచి పాత బస్టాండ్ వరకు 10,




12 షాపులలో దొంగలు షాపులలో తాళాలు పగలగొట్టి దొరికినంత దోచుకుని వెళ్లారు. బాధితులవి సుమారు ఒక్కరివి రెండు లక్షల వరకు, ఒకరివి లక్ష ముప్పై వేల వరకు, సుమారు ఇంకో కొద్ది మంది చాలా వరకు నగదు ఎత్తుకొని వెళ్లారు. బాధితులు పోలీసులకు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామని చెప్పడం జరిగింది.



జగిత్యాల పద్మనాయక సేవ మండలి ఎన్నికలు ఇటీవల జరిగిన తర్వాత తొలుతగా గురువారం యాదాద్రి నరసింహస్వామిని దర్శించుకుని నూతన కార్యవర్గం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముచ్చింతల వెళ్లి పుణ్యక్షేత్రాలను రామానుజుల విగ్రహాన్ని దర్శించుకున్నారు.

## పాలకుర్తి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన
## జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

**పాలకుర్తి డిసెంబర్ 22 (ప్రజామంటలు):** పాలకుర్తి సోమేశ్వరాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, గురువారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



ప్రభుత్వం దేవాలయాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ అలయాలను ఆధునికరిస్తుందన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కళ్యాణ కట్ట, గోశాల, రైలింగ్ రోడ్ల విస్తరణ పనులు ఆర్చి, పాలకుర్తి సోమయాజుల విగ్రహ పనులను ప్రాంగణంలో కాటేజెస్ రైలింగ్ పార్కింగ్ తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం విశాలంగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఆయన వెంట పాలకుర్తి ఆలయ చైర్మన్ వి. రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాసరావు, ఆలయ ఈవో రజనీకుమారి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com